
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
సోమవారం 04, డిసెంబర్ 2023 16 పేజీలు

# ప్రశాంతంగా ముగిసిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ

## - తెల్లవారు జామున ఆరు గంటలకే విధులకు హాజరైన కౌంటింగ్ సిబ్బంది

కొత్తగూడెం, డిసెంబర్ 3 – ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలు గత నెల 30వ



2వ పేజీలో...










# ఓట్ల ఉప్పెన

**వెల్లువెత్తిన ప్రజా వ్యతిరేకత**

**కారు పార్టీపై ప్రజల కన్నెర్ర**

**9స్థానాల్లో హస్తం హవా**

**భారీ మెజారిటీలతో కంగుతినిపించిన కాంగ్రెస్ అభ్యర్థులు**

ప్రభాతవార్త, ఖమ్మం/కొత్తగూడెం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించింది. 10కి 9 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. భద్రాచలం మినహా అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించారు.



# పినపాకలో పాయం ఘన విజయం

**ప్రత్యర్థులు ఉలిక్కిపడ్డ మెజారిటీ**
**అధికార పార్టీకి పేదోడి దెబ్బ**
**తిరుగుబాటుల పప్పులుడకలేదు**
**సెంటిమెంట్ కొనసాగింది**
**-ధృవీకరణ పత్రం అందజేసిన పినపాక ఆర్వో ప్రతీక్ జైన్**



పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, డిసెంబర్ 3 ః

తెలంగాణ శాసన సభకు గత నెల 30న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పాయం వెంకటేశ్వర్లు ఘన విజయం సాధించారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన భద్రాద్రి జిల్లా శాసన సభ ఎన్నికల కౌంటింగ్‌లో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు తన సమీప ప్రత్యర్థి అధికార బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై సంచలన విజయం సాధించారు. పినపాక నియోజకవర్గంలో 1,98,402 మంది ఓటర్లు ఉండగా ఎన్నికల్లో 80.13 శాతం ఓటింగ్ నమోదై 1,58,978 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా నమోదైన ఓట్లను కలపగా 1,59,883 ఓట్లు పరిగణలోకి వచ్చాయి. గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాల పరిధిలో 244 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. కౌంటింగ్ ప్రారంభమైన తొలి రౌండ్ నుండి బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య జరిగిన ప్రధాన పోటీలో కాంగ్రెస్ ఆది నుంచి ఆధిక్యత ప్రదర్శిస్తూ వచ్చింది. ఆళ్లపల్లి, గుండాల మండలాల నుండి సుమారు 6వేల ఓట్లు ఆధిక్యత సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు మొత్తం 18 రౌండ్ల కౌంటింగ్‌లోనూ ప్రతి రౌండ్‌లో తన ప్రత్యర్థిపై ఆధిక్యతను కొనసాగిస్తూ 34,506 ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావుపై పట్టు సాధించి విజయం కైవసం చేసుకున్నారు. బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో 56,004 ఓట్లు మాత్రమే రాగా కాంగ్రెస్‌కు 90,510 ఓట్లు వచ్చాయి. 3వ స్థానంలో నిలిచిన బీజేపీ అభ్యర్థికి కేవలం 2,627 మాత్రమే వచ్చాయి. 905 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోగా అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకి 617 ఓట్లు లభించగా బీఆర్ఎస్‌కు 240 ఓట్లు, ఇతరులకు మిగిలిన ఓట్లు దక్కాయి. మొత్తంగా 18 మంది అభ్యర్థులు పినపాక ఎన్నికల బరిలో నిలువగా ప్రధాన పోటీ మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్యే కొనసాగింది. 18 రౌండ్ల కౌంటింగ్ అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ పినపాక ఎమ్మెల్యేగా గెలుపొందిన పాయం వెంకటేశ్వర్లుకు ధృవీకరణ పత్రం అందజేశారు. గతంలో రెండు పర్యాయాలు రేగా కాంతారావు ఇదే హస్తం గుర్తుపై పాయం వెంకటేశ్వర్లును ఓడించారు. తాజాగా ఈ దఫా జరిగిన ఎన్నికల్లో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంతారావు హస్తం గుర్తుపై గెలిచి కారు కండువా కప్పుకోవడంతో కారు గుర్తుపై కాంతారావు తనను ఓడించిన హస్తం గుర్తుపై పాయం వెంకటేశ్వర్లు పోటీ చేయాల్సి వచ్చింది. పినపాక నియోజకవర్గంలో కారు గుర్తు ఇప్పటి వరకు గెలిచిన దాఖలాలు లేకపోగా నియోజకవర్గ ప్రజలు మళ్లీ హస్తం గుర్తుకే పట్టం కట్టడంతో పార్టీ మారినందుకు రేగా కాంతారావు ఓటమి చవిచూడగా తన చిరకాల ప్రత్యర్థిపై గెలుపు ఖాతా తెరిచి పాయం వెంకటేశ్వర్లు అనూహ్య విజయం దక్కించుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు వేసిన ప్రజలు సృష్టించిన సునామీలో పినపాక నియోజకవర్గం కూడా కాంగ్రెస్ ఖాతాలో చేరింది. పాయం వెంకటేశ్వర్లు ఈ ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు నియోజవర్గం వ్యాప్తంగా సంబురాలు నిర్వహించాయి. పార్టీలో వీరాభిమానులుగా ఉన్న కార్యకర్తలు, నాయకులు రంగులు జల్లుకుని బానాసంచాలు కాల్చి తమ సంతోషాన్ని పంచుకున్నారు.

## సత్తుపల్లి గడ్డపై ఎగిరిన కాంగ్రెస్ జెండా

**సత్తుపల్లి నియోజకవర్గ చరిత్రలో తొలి మహిళా ఎమ్మెల్యే రాఘమయి**
**ప్రతి రౌండ్‌లో రాఘమయిదే పై చేయి**



సత్తుపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోజకవర్గంలో ఆదివారం జరిగిన ఓటర్ లెక్కింపులో తెలుగుదేశం, సీపిఐ, వైఎస్ఆర్‌టిపి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి డా. రాఘమయి దయానంద్ సమీప బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యపై అత్యధిక మెజార్టీతో విజయం సాధించి సత్తుపల్లి నియోజకవర్గ చరిత్రలో తొలి మహిళా ఎమ్మెల్యేగా నిలిచారు. సత్తుపల్లి నియోజకవర్గం ఏర్పడిన దగ్గరి నుండి 16 సార్లు జరిగిన నియోజకవర్గ ఎన్నికల్లో ఆది నుండి కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తూ వస్తున్నారు. అదే తరహాలో 30న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డా. మట్టా రాఘమయికి 1 లక్షా 11 వేల 205 ఓట్లురాగా, సమీప బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యపై 19440 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2779 పోస్టల్ బాలెట్లకు గాను రాఘమయికి 1791 పోస్టల్ బ్యాలెట్లు రాఘమయికి పోల్ కాగా, సమీప అభ్యర్థి పై 967 పోస్టల్ బ్యాలెట్లు ఓట్లు కూడా ఈమె ఆధిక్యత పొందింది. ఆదివారం ఖమ్మం చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో అధికారులు 21 రౌండ్‌లు ఏర్పాటు చేయగా, మొదటి రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యపై 203 ఓట్లు ఆధిక్యం రాగా, రెండవ రౌండ్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి డా. రాఘమయికి 1321 ఓట్లు ఆధిక్యత సాధించింది. 3 రౌండ్‌లో 403, నాల్గవ రౌండ్‌లో 415, ఐదవ రౌండ్‌లో 304, 6వ రౌండ్‌లో 1193, 7వ రౌండ్‌లో 1187, 8వ రౌండ్ 554, 9వ రౌండ్ 1156, 10వ రౌండ్ 439, 11వ రౌండ్ 878, 12వ రౌండ్ 662, 13వ రౌండ్ 858, 14వ రౌండ్ 1499, 15వ రౌండ్ 2147, 16వ రౌండ్ 729, 17వ రౌండ్ 731, 18వ రౌండ్ 1558, 19వ రౌండ్ 512, 20వ రౌండ్ 2004, 21వ రౌండ్‌లో 5 ఓట్ల మెజార్టీతో ఇలా అన్ని రౌండ్ లలో మొదటి రౌండ్ మినహా సమీప అభ్యర్థి పై రాఘమయి విజయం సాధిస్తూ వచ్చారు. ఆమె గెలుపొందిన అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి మరియు అన్నికల అబ్జర్వర్ సత్యేంధ్ర సింగ్ చేతుల మీదుగా ఎమ్మెల్యేగా ఎన్నికైన ధృవపత్రాన్ని డా. రాఘమయి దయానంద్‌కు సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. తనకు ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ వ్యాప్తంగా ఓటర్లకు మరియు పోలింగ్ సిబ్బందికి అధికారులకు కౌంటింగ్ హాల్‌లోనే ఆమె పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## జారె సంచలన విజయం



అశ్వారావుపేట-ప్రభాతవార్త

అనూహ్య మెజారిటీతో అశ్వారావుపేట స్థానం కాంగ్రెస్ అబ్యర్థి జారె.ఆదినారాయణ కైవశమైంది. సమీప ప్రత్యర్థి అధికార బిఆర్ఎస్ అబ్యర్థి మెచ్చా.నాగేశ్వరరావు పై ఏకంగా 29వేల30 ఓట్లతో అఖండ విజయాన్ని సాధించడం విశేషమే. ఆరుమండలాల పరిధిలో ఉన్న మొత్తం ఓట్లు 155961 కాగా ఇందులో 135501 ఓట్లు పోలయ్యాయి. విజేతగా నిలిచిన జారె ఆదినారాయణకు 74420 ఓట్లు, మెచ్చాకు 45963ఓట్లు దక్కడంతో అంతటి మెజారిటీ సాధ్యమైంది. ఓట్ల లెక్కింపు మొదటిరౌండ్ నుంచే వేల ఓట్ల ఆధిక్యత జారె ఖాతాలో నమోదయింది. ఇది చివరి 14 రౌండ్ల దాకా అప్రతిహతంగా సాగడం గమనార్హం. ఇంతటి వైభవాన్ని ఎవ్వరూ ఊహించలేదు. అందుకు చాలా కారణాలున్నాయి. అధికార పార్టీ హంగులు-సంక్షేమ కార్యక్రమాలంటూ ప్రచారాలు-అన్నింటికన్నా మించి మాజీ ఎంఎల్ఏ తాటి.వెంకటేశ్వర్లు.,జడ్‌పిటిసి సున్నం.నాగమణి.,వగ్గెల.పూజ వంటి వారి తిరుగుబాట్లు ఇవన్నీ కలగలిసి మెజారిటీలో ఏదైనా ఇబ్బంది కలుగుతుందేమోనని అనుమానించారు. అవన్నీ పటాపంచలై జంపింగ్‌ల ఎత్తులు చిత్తయ్యాయి. పేదవాడే గెలిచాడు. బంగారు తెలంగాణా అంటూ పదేపదే గొప్పలు చెప్పుకున్న పాలకులు కనీసం వాళ్ళకి ఈ తొమ్మిదేళ్ళలో కనీసం ఒక రేషన్‌కార్డు ముక్క ఇవ్వలేని దుస్థితి వాళ్ళనెత్తిన మన్నుపోసింది. ఇలాంటివెన్నో రేపటినుంచీ కథలు కథలుగా చెప్పుకుందాం. కర్ణుడి చావుకి కారణాలెన్నో. ఇదీ అంతే. ఈసందర్భంగా ఇంకో విషయాన్ని చెప్పుకోవాలి. 2009 లో అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడగా, ఒకసారి గెలిచినవారు మళ్ళీ ఎంఎల్ఏ కాలేదు. ఈ సెంటిమెంట్ ఇప్పుడుకూడా కొనసాగింది. రాష్ట్రంలోనే అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి జారె.ఆదినారయణ విజయం బోణీగా రికార్డవడం విశేషం.

## ప్రశాంతంగా ముగిసిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి..)

తేదీన జరిగాయి. ఈ నేపద్యంలో ఆదివారంనాడు ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టారు. పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలెక్టర్ ప్రియాంక ఆల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం ఆరు గంటలకే సిబ్బంది కౌంటింగ్ కేంద్రానికి చేరుకున్నారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తును నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దగ్గరుండి మరీ కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించారు.

## ఎమ్మెల్యే ఎన్నికైన ధృవపత్రం అందుకున్న డా.తెల్లం

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శాసనసభ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయం సాధించారు. ఈ సందర్భంగా భద్రాచలం 119 రిటర్నింగ్ అధికారి మంగీలాల్ డా.తెల్లం వెంకట్రావుకు తాను ఎన్నికైన ధృవపత్రంను అందజేశారు. వెంక్రటావు తను ఎన్నికైన ధ్రువ పత్రంతో నేరుగా భద్రాద్రి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడే విలేకరులతో మాట్లాడుతూ.. తన విజయానికి సహకరించిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, భద్రాచలం ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. తాను పార్టీ మారుతున్నట్లు వ్చన పుకార్లను సైతం వెంకట్రావు ఈ సందర్భంగా ఖండించారు. విజయం సాధిం పాల్వంచ నుండి భద్రాచలం వచ్చిన తెల్లం వెంకటరావుకు బ్రిడ్జి వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.

## మధిర శాసనసభ్యునిగా మళ్లీ భట్టీకే పట్టం కట్టిన ప్రజలు

**- ప్రజల ఆశీస్సులే నన్ను గెలిపించాయి : భట్టి**
**-'లింగాల' ఓటమితో గులాబీశ్రేణుల్లో నైరాశ్యం**

మధిర,డిసెంబర్03 ప్రభాతవార్త



మధిర శాసనసభ్యునిగా నాలుగవసారి ఎమ్మెల్యే సిఎల్పి నేత మల్లు భట్టివిక్రమార్కకు ప్రజలు 35,452ఓట్ల మెజారిటీతో విజయాన్ని అందించారు. నాలుగు పర్యాయాలు ఈయనకు ప్రత్యర్థిగా లింగాలకమల్‌రాజు ఉండడం గమనార్హం. ఆదివారం జరిగిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మధిర నియోజకవర్గంలో తొలి రౌండ్‌నుండి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఆధిక్యతను కనపర్చుతూ ముందుకుసాగారు. ముదిగొండ మండలంలో 8210, చింతకాని-7077, బోనకల్-3380, మధిర-9347, ఎర్రుపాలెం-6524 మెజార్టి ఓట్లుగా వచ్చాయి. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీ పథకాలు, మ్యానిఫెస్టోకు ప్రజల నుండి ప్రత్యేకించి గ్రామీణస్థాయి మహిళలు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయుల నుండి సానుకూల స్పందన లభించింది. రాష్ట్రంలో బలమైన నాయకునిగా, సిఎల్పి నాయకునిగా గడిచిన మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన భట్టివిక్రమార్క తొలిసారి దివంగత డా.వైఎస్, రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో ఛీప్‌విప్‌గా,డిప్యూటీస్పీకర్‌గా మధిర నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేసారు. ఇదే ఆయనను 2014లో,2018లో విజేతగా నిలిపింది. ఇప్పటివరకు సిఎల్పి నేతగా బాద్యతలు చేపట్టిన భట్టివిక్రమార్క రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల ప్రజల స్థితిగతులు,వారి సమస్యలను తెలుసుకునేందుకు రాహూల్‌గాంధి భారత్‌జోడో యాత్రకు స్ఫూర్తిగా తీసుకుని పీపుల్‌మార్చ్ పాదయాత్రను 120రోజుల 1400కి.మీ నిర్వహించడం, కాంగ్రెస్‌పార్టీ ఆరుగ్యారెంటీల రూపకల్పనకు, ప్రభుత్వ ఏర్పాటుతరువాత ప్రజలకు అమలుచేసే బాద్యతను పిసిసి అధ్యక్షుడురేవంత్‌రెడ్డితో కలిసి చేయడం ఈయనకు కలిసి వచ్చిన అంశాలు. ప్రతి మండలంలో గ్రామాలలో ఆయనకు ప్రత్యక్షంగా ప్రజలు మెజారిటీని అందించడంతో భారీ మెజారిటీతో గెలుపు సాధించారు. బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థిగా ఉన్న జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ గడిచిన నాలుగేళ్ళకాలంగా నియోజకవర్గ ప్రజలతో మమేకం అయి తిరుగుతూ, ప్రభుత్వ సంక్షేమపథకాలను అమలుచేయడంలో పాత్రను నిర్వహించారు. అయితే ఈయన నాయకత్వ తీరుపై అనుచరులు,పార్టీ ప్రజాప్రతినిధుల్లో ఉన్న భిన్నమైన అభిప్రాయం, పోలింగ్‌కు ముందు తనకు డబ్బులు ఇవ్వకుండా తనను పార్టీ నమ్మించి గొంతుకోసిందంటూ మంత్రి పువ్వాడ,సిఎం కెసిఆర్‌పై విమర్శలతో కన్నీటిపర్యంతం అవుతూ మీడియా ద్వారా వెలుగుచూపించిన అంశం ఆయనకు ఆశనిపాతంగా మారాయని చెప్పవచ్చు. ఈయనకు ఆపార్టీ శ్రేణులు,గ్రామస్థాయి నాయకత్వం అండగా నిలవడంతో పాటు సిపిఎం పార్టీ అధినాయకత్వం పరోక్షంగా ఆయన గెలుపుకు తమ ఓటుబ్యాంకును బదలాయించిందని చెప్పవచ్చు. బరిలో సిపిఎం,బిజెపి అభ్యర్థులు పాలడుగుభాస్కర్, విజయరాజులు ఉన్నప్పటికీ వీరు నామమాత్రపు పోటీని ఇవ్వలేకపోవడం గమనార్హం. సిపిఎం అభ్యర్థికి 6575ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థికి 2021ఓట్లు పోలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన బొమ్మెరరామ్మూర్తి 375ఓట్లు మాత్రమే పొంది తన ఉనికిని ప్రశ్నార్థకం చేసుకున్నారు.

# మధిరలో పోలింగ్,కౌంటింగ్ సాగిందిలా

## -స్వతంత్రులను మించిన ఓట్లు సాధించిన 'నోటా'-13మంది డిపాజిట్లు గల్లంతు



మధిర,డిసెంబర్03(ప్రభాతవార్త)

మధిర నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మల్లుభట్టివిక్రమార్క సమీప టీఆర్ఎస్ అభ్యర్థి లింగాలకమల్‌రాజ్‌పై 35,452ఓట్లతో నాల్గవసారి విజయంసాధించారు. 2009,2014 ఎన్నికల్లో నాడు సిపిఎం అభ్యర్థిగా ఉన్న కమల్‌రాజ్‌పై విజయంసాధించగా, ప్రస్తుతం 2018,2023లో బిఆర్ఎస్ అభ్యర్థిగా ఉన్న ఆయనపైనే గెలవడం గమనార్హం. మధిర సెగ్మెంట్‌లో మొత్తం2,21,473 మంది ఓటర్లు ఉండగా, 194,911ఓట్లు పోలయ్యాయి. ప్రధాన అభ్యర్థులుగా ఉన్న భట్టివిక్రమార్కకు 1,08,970 ఓట్లు రాగా, లింగాలకమల్‌రాజ్‌కు 73,518ఓట్లు వచ్చాయి. ఇవి ఆయనకు 2018లో వచ్చిన ఓట్ల కంటే 3513ఓట్లు తక్కువకావడం గమనార్హం. కాగా నోటా కింద 1453ఓట్లు పడగా, 11మంది స్వతంత్ర అభ్యర్థులకు ఇంతకంటే తక్కువగా ఓట్లు రావడం జరిగింది. మధిర నియోజకవర్గంలో తొలి రౌండ్‌నుండి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఆధిక్యతను కనపర్చుతూ ముందుకుసాగారు. ముదిగొండ మండలంలో 8210, చింతకాని- 7077, బోనకల్- 3380, మధిర-9347, ఎర్రుపాలెం-6524 మెజార్టీ ఓట్లుగా వచ్చాయి.

పార్టీశ్రేణుల సంబురాలు : మధిర సెగ్మెంట్‌లో మల్లుభట్టివిక్రమార్క విజయం సాధించడంతో నియోజకవర్గ కేంద్రం మధిరలో ఆపార్టీ జిల్లా నాయకులు డా.కోటరాంబాబు, పాటిబండ్ల సత్యంబాబు నేతృత్వంలో తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డి రామనాథం, మల్లాదిహనుమంతరావు,సిపిఐ నాయకులు బెజవాడరవిబాబు తదితరులు తెదేపా,సిపిఐ పార్టీల నాయకులు,కార్యకర్తలు, భట్టివిక్రమార్క అభిమానులు బాణాసంచాకాల్చి మిఠాయిలు పంచి సంబురాలు చేసుకున్నారు. యూత్ ఆధ్వర్యంలో మోటార్‌సైకిల్‌ర్యాలీని నిర్వహించి కాంగ్రెస్‌పార్టీకి, భట్టివిక్రమార్కకు అనుకూలంగా నినాదాలు చేస్తూ సాగారు. అన్ని మండలాల పరిధిలో గ్రామాల్లో శ్రేణులు బాణాసంచాకాల్చి సంబురాలు చేసుకున్నారు.

## కల్లూరులో కాంగ్రెస్ విజయోత్సవం





కల్లూరు, డిసెంబర్ 03, (ప్రభాతవార్త)

అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయనుండటం పట్ల, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి భారీ మెజార్టీతో విజయం సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం కల్లూరులో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి, బైక్ ర్యాలీ నిర్వహించి విజయోత్సవాలు నిర్వహించారు. ఎన్ఎస్‌పి నుండి శ్రీరాంపురం, అంబేద్కర్ నగర్ కాలనీ, రామానగర్ రోడ్డు, గోపాలకుంట తదితర ప్రాంతాల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుమర్తి చందర్‌రావు, దారా రంగా, ఏనుగు సత్యంబాబు, శ్రీను, వెంకటేశ్వరరావు, తోట కృష్ణ, ఉబ్బన గోపాలస్వామి, కాశిమళ్ళ పురుషోత్తం, బైర్ల కాంతారావు, జే. శ్రీనివాసరావు, ఉబ్బన శ్రీను, తురాబలీ, యాకోబు, ఉస్మాన్, బాబ్జి, గురవయ్య, జయరాజు, దామాల రాజు, బి. కృష్ణ, యనమల రాము తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీలో అపశృతి

కామేపల్లి, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):



విజయోత్సవ ర్యాలీలో ద్విచక్ర వాహనం నుండి పడి ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు స్థానికులు, పార్టీ శ్రేణుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. ఇల్లెందు నియోజవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య విజయోత్సవ ర్యాలీలో మామిడాల రమేష్ ప్రమాదవ శాత్తు ద్విచక్ర వాహనం పై నుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన అతనిని చికిత్స నిమిత్తం కుటుంబీకులు వైద్యశాలకు తరలించారు.కాగా బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని, ఆర్థికంగా కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాలనీవాసులు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కోరారు.

## తల్లాడలో కాంగ్రెస్ సంబరాలు



తల్లాడ, డిసెంబర్ 03, (ప్రభాతవార్త)

శాసనసభ్యురాలిగా డాక్టర్ మట్టా రాగమయి విజయం సాధించటంతో మండల వ్యాప్తంగా టిడిపి, కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. తల్లాడ, మల్లారం, అంజనాపురం, గొల్లగూ డెం, నారాయణపురం, మిట్టపల్లి, నూతనకల్ గ్రామాల్లో బాణాసంచా కాల్చి, ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. 15 సంవత్సరాల తరువాత కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో కార్యకర్తల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.



తల్లాడలో వేమిరెడ్డి కృష్ణారెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, బొడ్డు రాంలక్ష్మణ్,తూము వెంకట నారాయణ, పొట్టేటి బ్రహ్మారెడ్డి, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, దగ్గుల నాగిరెడ్డి, మల్లారంలో కాపా సుధాకర్, ఎర్రి నరసింహారావు, కటికి కిరణ్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.

## కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహం

కామేపల్లి, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలంలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహం నెలకొంది.ఇల్లందు నియోజకవర్గంలో నువ్వా నేనా అనే రీతిలో సాగిన ఎన్నికలసమరంలో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య ఘనవిజయం సాధించటంతో కాంగ్రెస్, టిడిపి, సిపిఐ,వైఎస్ఆర్ టిపి పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది.ఒకరిపై మరోకరు రంగులు చల్లుకుంటూ స్వీట్లను పంపిణీ చేస్తూ టపాసులు పేలుస్తూ సందడి చేసారు.కోరం విజయం సాధించటంతో గిరిజన తండాలలో కూడా కోలాహలంతోపాటు పండుగ వాతావరణం సంతరించుకుంది.కోరం విజయంతో పార్టీశ్రేణులతోపాటు అభిమానులు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.కాగా అధికార బిఆర్ఎస్ పార్టీలో మాత్రం నిరుత్సాహం నెలకొంది.వేలాది ఓట్ల తేడాతో పార్టీ అభ్యర్థి బానోత్ హరిప్రియ ఓటమిని చవిచూడటాన్ని వారు జీర్ణించుకోలేకతున్నారు.ఓటమికి గల కారణాలను అన్వేషిస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## కాంగ్రెస్ విజయోత్సవం

ముదిగొండ,డిసెంబర్ 3, ప్రభాతవార్త :



మండలంలోని బాణాపురం గ్రామం తమ ప్రియతమ నాయకులు మల్లు భట్టి విక్రమార్క భారీ మెజారిటీతో గెలుపొందడంతో బాణాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవాలు జరిపారు, బానిసత్వం నుండి తెలంగాణకు విముక్తి కలిగిందని గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇక నుండి ప్రజ పాలన తెలంగాణలో కొనసాగుతుందని కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు యర్ర రామారావువెంకట్రామ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువత గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట కాంగ్రెస్ నాయకుల సంబురాలు



దమ్మపేట, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):

అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారె ఆదినారాయణ భారీ మెజార్టీతో గెలుపొందడంతో దమ్మపేట మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం సంబరాలు జరుపుకున్నాయి. ప్రధాన సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేరుకొని బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. పలువురు రంగులు చల్లుకున్నారు. యువత ఉత్సాహంతో గంతులు వేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 9 స్థానాలతో పాటు రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ నాయకులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## గుజ్జు లక్ష్మీనారాయణ హఠాత్మరణం

తల్లాడ, డిసెంబర్ 03, (ప్రభాతవార్త)



రంగ స్థల కళాకారుడు, వైరా జట్పీటిసి నంబూరి కనకదుర్గ భర్త గుజ్జు లక్ష్మీనారాయణ (73) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. లక్ష్మీనారాయణ కండక్టర్‌గా పదవీ విరమణ పొందారు. అంతకు ముందు ఆయన రంగ స్థల కళాకారుడిగా ఘంటశాల పాటలను అద్భుతంగా తన గానంతో ప్రజలను అలరింపజేసేవారు. ఆయన సతీమణి అయిన నంబూరి కనకదుర్గ ప్రస్తుతం వైరా జట్పీటిసిగా, అంతకు ముందు పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘంలో రాష్ట్ర స్థాయి కీలక పదవులు చేపట్టారు. లక్ష్మీనారాయణ మరణంతో తల్లాడలో విషాదం నెలకొనగా లక్ష్మీనారాయణకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పలువురు నివాళులు...

లక్ష్మీనారాయణ మరణ వార్త తెలియగానే వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, బిజెపి జిల్లా నాయకులు నంబూరి రామలింగేశ్వరరావు,



నంబూరి శ్రీనివాసరావు, నంబూరి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి, గుజ్జు హరి, ఎంఇఒ దామోదరప్రసాద్, పిఆర్‌టియు జిల్లా మాజీ అధ్యక్షుడు కాపా కృష్ణమోహన్, గుజ్జు సుధాకర్ టిఎస్‌యుఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగబత్తిని భాస్కర్, రసమయి కళాసమితి అధ్యక్షులు రావుల గోపిగౌడ్, టిఎస్‌యుఎస్ జిల్లా అధ్యక్షుడు జి. సూర్యప్రకాశరావు, పిఆర్‌టియు జిల్లా నాయకులు చింతా రాజు, సహచర ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ పార్థీవదేహాన్ని సందర్శించి, కనకదుర్గను ఓదార్చారు.

# రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజం

## - నియోజకవర్గం ప్రజలి ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నా-నాకు ఓట్లు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు-పొదెం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ.. ముందుగా ఎన్నికల షెడ్యూల్ వెలువడిన రోజు నుంచి అహర్నిషలు కష్టపడిన పార్టీ కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఆదివారం ఎన్నికల్లో వచ్చిన ఫలితం చూసి బాధ, అసంతృప్తి ఏమి లేదని, రాజకీయాల్లో ఇలాంటివి సహజం అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి, భద్రాచల ప్రాంత సమస్యలన్నిటిని తీర్చే దిశగా పయనం చేస్తానని, గతం కంటే రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని, భద్రాచల ప్రాంతాన్ని భద్రాచల ప్రజలను వదిలి ఎక్కడికి వెళ్లే ప్రసక్తే లేదని, భద్రాచలంలోనే ఉండి భద్రాచల ప్రాంతంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, ఎన్నికల్లో నాకు సహకరించిన టీడీపీ, సిపిఐ నాయకులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్



మీడియా ప్రతినిధులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్, సత్య లింగం, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు సరేళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, వరుణ్, రసమల రాము, చెంచు సుబ్బారావు, సిద్ధి గణేష్, టిడిపి నాయకులు కుంచాల రాజారాం, కంభంపాటి సురేష్, కోనేరు రాము, చిట్టిబాబు, కొమ్మనపల్లి ఆదినారాయణ, పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, కట్ట కళ్యాణి, జగ్గా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ విజయంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం





దుమ్ముగూడెం ప్రభాతవార్త:

ఇటీవల రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టే దిశగా మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సవాలు వెల్లివిరిసాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల శోభన్ బాబు, ఎంపిటీసీ మద్ది వనజ పలువురు పార్టీ కార్యకర్తలతో కలిసి లక్ష్మీనగరం గ్రామంలో కేకులను కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా బత్తుల శోభన్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీని తీరస్కరించి, కాంగ్రెస్ పార్టీని ఆదరించడం రాష్ట్రానికి మంచి శుభపరిణమని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాలు, పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాణాసంచాని పేల్చి విజయోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మద్ది రాము, సందీప్ రెడ్డి, నల్లగట్ల రమేష్, అశోక్ రెడ్డి, సంపత్ రెడ్డి, నాగేశ్వర్, సాయి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేత్రనందపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు





ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబరాలు

పెన్‌పహాడ్, డిసెంబర్ 3, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే ఫలితాలు ఆదివారం వెల్లడిగా కాంగ్రెస్ 65 స్థానాలను గెలుపొంది అధికారంలోకి రావడంతో మండల కేంద్రంతో పాటు లింగాల, నారాయణగూడెం, గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, దొంగరి గోపి, మామిడి చంద్రంగౌడ్, ఒగ్గు రవి, లోడంగి నగేస్, ఒగ్గు క్రాంతి, బొల్క సైదులు, గజ్జెల సైదిరెడ్డి, కొండా సైదులు, గండమల్ల సైదులు, మేకల సైదులు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ గెలవడంతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గెలుపుపై నియోజకవర్గంలో కూడా పాయం గెలుపుతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఉదయం 11 నుండి మెజారిటీ దిశగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించడంతో కాంగ్రెస్ శ్రేణులు రంగులు చల్లుకొని ఆనందంతో నృత్యాలు చేశారు. పత్తి చేనులో కూలీలు తమ పార్టీ గెలిచిన ఆనందంలో రంగులు చల్లుకొని ఆనందం వ్యక్తపరిచారు.

## ఓటు వేసిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదములు

## -సీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్య

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

గత నెల 30వ తేదీన జరిగిన శాసనసభ ఎన్నికలలో సిపిఎం అభ్యర్థిగా పోటీ చేయగా నాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలందరుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కారం పుల్లయ్య అన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తానని హామీ ఇస్తున్నానని, ఈ ఎన్నికల్లో గెలిచిన తెల్లం వెంకట్రావుకు అభినందనలు తెలిపారు. రానున్న కాలంలో గెలిచిన ప్రజాపతి చిత్తశుద్ధితో పోరాడి నిధులు సాధించాలని కోరారు. భద్రాచలం నియోజకవర్గం అనేక విధాలుగా వివక్షకు, అన్యాయానికి, అభివృద్ధికి దూరమైందని అన్నారు. రానున్న ప్రభుత్వమైన భద్రాచలం నియోజకవర్గంపై చిత్తశుద్ధితో నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ప్రజలు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వాలపై జరిగే పోరాటాల్లో భాగస్వామ్యులు కావాలని అన్నారు. వ్యామోహాలకు లోను కాకుండా అభివృద్ధి, సంక్షేమం కోసం ఆలోచించాలని అన్నారు.



## ఒక పక్క ఆనందం, మరో పక్క నిరాశ

## -నిరాశ నిస్పృహలో బీఆర్ఎస్ శ్రేణులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మెజారిటీ స్థానాలు ఓడిపోగా, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపొందడం పట్ల ఒక పక్క ఆనందం, మరో పక్క ప్రభుత్వం చేయి జారీ పోయిందని దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరాశ నిస్పృహాల్లో ఉన్నారు. గత సరత్విక ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానలు సాధించి, అధికారం చేజిక్కించుకోగా భద్రాచలం నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపొందారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని కోల్పోగా భద్రాచలం నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయం సాధించాడు. తెలంగాణ రాష్ట్రంలో కూడా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడవ సారి వచ్చి కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి అవుతారని ఎన్నో ఆశలు పెట్టుకున్న పార్టీ శ్రేణులకు నిరాశే మిగిలింది. కొంతమంది ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాకపోయిన నియోజకవర్గంలోని తెల్లం వెంకట్రావు గెలుపొందడంతో ఒక ఇంత ఆనందంతో ఉన్నారు.

# నర్సంపేట గడ్డపై ఎగిరిన కాంగ్రెస్ జెండా

**-19వేల మెజార్టీతో గెలుపొందిన దొంతి**

**-సంబరాల్లో మునిగిన కాంగ్రెస్ శ్రేణులు**





**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

శాసన సభ ఎన్నికల్లో హోరాహోరిగా సాగిన పోటీలో ఎట్టకేలకు కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి 19376 ఓట్ల మెజార్టీతో గెలుపొంది నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచు కోటలా ఉన్న నర్సంపేటలో 1994 నుంచి బూర్జువ పార్టీలు పాగా వేసి అధికారాన్ని కైవసం చేసుకోవడం మొదలుపెట్టింది. 1972 నుంచి 1994 వరకు ఏకంగా ఐదు సార్లు కమ్యూనిస్టు యోదుడు ఓంకార్ గెలుపొందగా 1994లో తెలుగుదేశం పార్టీ తరుపున రేవూరి ప్రకాష్‌రెడ్డి 99లో తిరిగి ఆయనే రెండోసారి గెలుపొందారు. 2004లో బిఆర్ఎస్ పార్టీ తరుపున కాంబంపాటి లక్ష్మారెడ్డి గెలుపొందారు. 2009లో మహ కూటమి తరుపున రేవూరి మూడోసారి 2014లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో దొంతి మాధవరెడ్డి స్వాతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2018లో టిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన దొంతి మాధవరెడ్డి గెలుపొందారు. ఆదివారం వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో ఉదయం 9గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో మొదటి మూడు రౌండ్లలలో బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదిక్యాన్ని కనబర్చగా అక్కడి నుండి ఏకంగా 21 రౌండ్ల వరకు దొంతి మాధవరెడ్డి ప్రతి రౌండ్‌కు మెజార్టీని సాధించారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా మార్పు కోరుకున్నట్లే ఇక్కడ కూడా మార్పును కోరుకొని దొంతికి పట్టం కట్టారు. ఓటింగ్ సరళిని రౌండ్ల వారిగా పరిశీలిస్తే ఇవిధంగా ఉన్నాయి. మొదటి రౌండ్ కాంగ్రెస్ 4233 ఓట్లు బిఆర్ఎస్ 4573 ఓట్లు, రెండో రౌండ్ కాంగ్రెస్ 8692 ఓట్లు బిఆర్ఎస్ 9085 ఓట్లు, మూడో రౌండ్ కాంగ్రెస్ 13197, బిఆర్ఎస్ 13336, నాల్గో రౌండ్ కాంగ్రెస్ 17529 ఓట్లు బిఆర్ఎస్ 17366, ఐదో రౌండ్ కాంగ్రెస్ 22141 ఓట్లు బిఆర్ఎస్ 22115 ఓట్లు, ఆరవ రౌండ్ కాంగ్రెస్ 26557 ఓట్లు బిఆర్ఎస్ 26570 ఓట్లు, 7వ రౌండ్ కాంగ్రెస్ 32533 ఓట్లు బిఆర్ఎస్ 31273 ఓట్లు, 8వ రౌండ్ కాంగ్రెస్ 38035 ఓట్లు బిఆర్ఎస్ 35727 ఓట్లు, 9వ రౌండ్ కాంగ్రెస్ 43484 ఓట్లు బిఆర్ఎస్ 40388, పదవ రౌండ్ కాంగ్రెస్ 48500 ఓట్లు బిఆర్ఎస్ 44260 ఓట్లు, 11వ రౌండ్ కాంగ్రెస్ 53435ఓట్లు బిఆర్ఎస్ 47909 ఓట్లు, 12వ రౌండ్ కాంగ్రెస్ 59613 ఓట్లు బిఆర్ఎస్ 51745 ఓట్లు, 13వ రౌండ్ కాంగ్రెస్ 65746 ఓట్లు, బిఆర్ఎస్ 55720 ఓట్లు, 14వ రౌండ్ కాంగ్రెస్ 70620 ఓట్లు బిఆర్ఎస్ 59171 ఓట్లు, 15వ రౌండ్ కాంగ్రెస్ 77055 బిఆర్ఎస్ 62786, 16వ రౌండ్ కాంగ్రెస్ 82301, బిఆర్ఎస్ 66948 ఓట్లు, 17వ రౌండ్ కాంగ్రెస్ 87061 బిఆర్ఎస్ 71153, 18వ రౌండ్ కాంగ్రెస్ 92017 బిఆర్ఎస్ 75422, 19వ రౌండ్ 97125, బిఆర్ఎస్ 79625, 20వ రౌండ్ కాంగ్రెస్ 101871 బిఆర్ఎస్ 83912, 21వ రౌండ్ 103181, బిఆర్ఎస్ 85001 ఓట్లు సాధించారు. దొంతి మాధవరెడ్డి పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలుపుకొని 19376 ఓట్లతో గెలుపొందారు. దీంతో నర్సంపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించు కున్నారు.

**నల్లబెల్లిలో..**

నల్లబెల్లి మండల కేంద్రంలోని ఎన్నికల ఫలితాల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందడంతో మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీలతో పాటు బాణాసంచాలు పేల్చి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి గెలుపొందడంతో మండలంలో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే దొంతి స్వగ్రామం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్‌ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే మండల కేంద్రం చెన్నారావుపేట, అక్కల్‌చెడతో పాటు వివిధ గ్రామాల్లో బాణాసంచాపేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్‌ల ఆధ్వర్యంలో హర్షాతిరేకం వ్యక్తం చేశారు. మండలానికి చెందిన వ్యక్తి రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఎంతో గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యమే బీఆర్ఎస్‌కు పట్టిన గతి



**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేసిన ఉద్యమకారులను పట్టించుకోక పోవడం వల్లే బిఆర్ఎస్ ప్రభుత్వానికి నేడు రాష్ట్రంలో ఈ గతి పట్టిందని తెలంగాణ జనమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ గెలుపు పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తు ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ కోదండరాం సారథ్యంలో పార్టీతకతీతంగా జేఏసీగా ఏర్పడి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలందరు వ్యాపాం వేత్తలు ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు విద్యాసంస్థలు లాయర్లు, డాక్టర్లు ఇంజనీర్లు, విద్యార్థులు అందరు ఏకమై కోదండరాం సార్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకున్నామని దుర దృష్టకరం దాదాపు 1200 పై చిలుకు విద్యా ర్థులు వారి ప్రాణాలు త్యాగం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం అదే అదునుగా టిఆర్ఎస్ ఉద్యమాన్ని హైజాక్ చేసి రెండు సార్లు తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి రెండు సార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందన్నారు. కాని తెలంగాణ ఉద్యమం కోసం అలుపెరుగని కృషి చేసిన ఉద్యమకారు లను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేద న్నారు. నిరుద్యోగులను విస్మరించి వారి ప్రాణాలతో చలగాటమాడింద న్నారు. అందుకే బిఆర్ఎస్‌ను ప్రజలు చిత్తుగా ఓడించారని ఆయన అన్నారు.

# 56ఏండ్ల తర్వాత నర్సంపేటలో గెలిచిన హస్తం



**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి అనూహ్యమైన విజయం సాధించడంతో నర్సంపేట నియోజకవర్గంలో 56 ఏండ్ల తర్వాత హస్తం గుర్తుతో గెలుపొందిన సంఘటన చోటుచేసుకుంది. 1967లో కాంగ్రెస్ పార్టీ తరుపున కేఎస్.రెడ్డి గెలుపొందినప్పటికి ఆయనకు చేతి గుర్తు కాకుండా వేరే గుర్తుపై గెలుపొందారు. తర్వాత 1972 నుంచి 94 వరకు కాంగ్రెస్ పార్టీ ఓడిపోతూనే ఉంది. 2014లో దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున టిక్కెట్ ఆశించినప్పటికి అదిష్టానం ఇవ్వకపోవడంతో కత్తివెంకటస్వామికి కేటాయించగా చేయి గుర్తు మరోసారి ఓడిపోయింది. దొంతి మాధవరెడ్డి ఆటో గుర్తుతో గెలుపొందినప్పటికి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018లో కాంగ్రెస్ పార్టీ తరుపున టిక్కెట్ తెచ్చుకున్న మాధవరెడ్డికి చేయి గుర్తు వచ్చినప్పటికి ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున నిలబడి చేయి గుర్తుపై అనూహ్యమైన విజయం సాధించడంతో సుదీర్ఘకాలం అనంతరం నర్సంపేటలో చేయి గుర్తు ప్రాముఖ్యతను సంతరించుకుంది.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు.. ఆర్టీసి ఉద్యోగుల జీవితాల్లో వెలుగు



**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఆర్టీసి ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నిండబోతుందని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు ఒక ప్రకటణలో హర్షం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల కాలంలో కేసిఆర్ ఒక్క రూపాయి జీతం పెంచకుండా ఆర్టీసి ఉద్యోగుల ఆకలి చావులకు కారణమయ్యాడని ఆయన దుయ్యబట్టారు. 2019లో 55 రోజుల సమ్మెలో కేసిఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకుండా 40మంది ఆర్టీసి ఉద్యోగులకు కారణమయ్యాడని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆర్టీసి ఉద్యోగులకు రావలసిన రెండు ప్రధానమైన పెండింగ్ పీఆర్సీలను బకాయిలను అమలు చేయకుండా కేసిఆర్ ఆర్టీసి ఉద్యోగులను నట్టేట ముంచాడన్నారు. ఇక ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఆర్టీసి కార్మికుల కష్టాలు, సమస్యలు తీరే మంచి రోజులొచ్చాయని వేణు సంతోషం వ్యక్తం చేశారు.

## అవినీతి పాలన పోవాలని కాంగ్రెస్‌కు పట్టం కట్టారు: దొంతి



**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

రాష్ట్రంలో అవినీతి పాలనను అంతమొందించాలనే లక్ష్యంతోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం విజయం గెలుపొందిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి తన గెలుపుకు అంకితం చేస్తున్నానని అన్నారు. ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాభోయే ఐదేళ్లలో ప్రభుత్వ సహకారంతో నర్సంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని, నిత్యం ప్రజాసమస్యలపై స్పందిస్తానని అన్నారు.

## కాంగ్రెస్ గెలుపు పట్ల సంబరాలు చేసుకుంటున్న కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు3 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రంలోనూతన ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో విజయం సాధించినందుకు కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం యూనివర్శిటీ మొదటి గేటు వద్ద ఆదివారం సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ సిహెచ్.రాజ్‌కుమార్, జరుపుల చందులాల్, డాక్టర్ నాగయ్య, చంద్రశేఖర్, డాక్టర్ రమేష్, డాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర తిరగరాసిన ఎర్రజెండా...

**మరోసారి శాసనసభ్యుడిగా కూనంనేని సాంబశివరావు**

**26,541 ఓట్ల మెజార్టీతో కూనంనేని ఘన విజయం...**

**సీపీఐ - 79,636, జలగం - 53,095, బీఆర్ఎస్ - 37,427 ఓట్లు**

**అధికార పార్టీని కాదని అక్కున చేర్చుకున్న కొత్తగూడెం ప్రజలు**

**అభివృద్ధి చేసే వారి వైపే ప్రజల తీర్పు**

**ప్రలోభాలకు గురికాకుండా నిజాయితీగా ఓట్లు వేసిన ఓటర్లు**

**ఎవరు కావాలో ఓట్లతో తీర్పు చెప్పిన వైనం**

**పంచరైన కారు... అడవికి తిరిగెళ్లిన సింహం...**

**అన్నింటినీ ఎదిరించి అందలం ఎక్కిన "కంకికొడవలి"**

**కొత్తగూడెం ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు: కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:**

"ఓడలు బండ్లవుతాయి... బండ్లు ఓడలవుతాయి... అన్న మాటను నిజం చేశారు కొత్తగూడెం నియోజకవర్గ ఓటర్లు... మార్పు కావాలి... నాయకులు మారాలి... అప్పుడే మా బ్రతుకులు మారుతాయి.. అని అందరూ నిర్ణయించుకున్నారు... ఎవరు వస్తే తమ బతుకులు బాగుపడతాయో ఆలోచించుకొని మరీ ఓట్లు వేశారు.." అసలు ఏ నాయకుడు వస్తే తమను అక్కున చేర్చుకుంటారో, ఎవరు వస్తే అభివృద్ధి జరుగుతుందో... గత పాలకులు చేసిన తప్పిదాలు, చేస్తామని చెప్పి మర్చిపోయిన వాగ్దానాలు, వారి సమయంలో జరిగిన నష్టాలు, ప్రజలు పడిన కష్టాలు.. ఇలా అన్నింటినీ బేరీజువేసుకొని తొందరపడకుండా ఆలోచించి ఎవరు కావాలో తమ ఓట్ల ద్వారా తీర్పు చెప్పారు... అధికారంలోకి వచ్చినతర్వాత విర్రవీగుతూ అధికార దాహంతో తాము ఏం చేసినా చెల్లుతుందిలే అనుకున్న వారికి చెంపపెట్టులా ఓటర్లు చెప్పేశారు. మరలా వారే వస్తే తమ భూములకు రక్షణ ఉండదని... అసలు వారు చేసిందేమీ లేదు... ఇచ్చిన మాటలు మర్చిపోయే తమ స్వలాభం కోసమే పనిచేశారు కదా.. మళ్లీ మనం వారినే గెలిపిస్తే మన జుట్టు వారి చేతికి ఇచ్చినట్లే అవుతుందని అర్థం చేసుకున్న ప్రజలు గప్‌చుప్‌గా... గుట్టు చప్పుడు కాకుండా తామంతా ఎవరి పక్షం ఉన్నారో చెప్పకనే చెప్పేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో తమతో ఉండి తమ సాదకబాదలు తెలిసిన నేత... తాము ఎప్పుడెళ్లినా పలకరించే నాయకుడు... కార్మిక, కర్షక వర్గాల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న నాయకుడు... పదవులు ఉన్నా లేకున్నా పేదవాడి కోసం పనిచేసే పార్టీ నుంచి వచ్చిన నాయకుడు కూనంనేని సాంబశివరావు కావాలని.. మరోసారి ఆయనే రావాలని... ఆయనతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని భావించిన నియోజకవర్గ ప్రజలు ఆయనకే మరోసారి పట్టం కట్టారు.. అసలు సిట్టింగ్ ఎమ్మెల్యేపై గెలవడం, అది కూడా భారీ మెజార్టీతో గెలవడం సాధారణమైన విషయం కాదనే చెప్పాలి. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే తన హయాంలో చేసిన మంచిపనులు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తారు... చాలా వరకు ప్రజలు సిట్టింగ్ ఎమ్మెల్యేకే అవకాశం ఇవ్వాలని చూస్తారు కానీ... అసలు కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలు తమ తీర్పు చెప్పేశారు. కంకి కొడవలి గుర్తును గెలిపించి ఓటర్ల సత్తా ఏంటో నిరూపించారు. అసలు ఓటర్ల నాడి ఎవరికీ అర్థం కాదని చెప్పడానికి ఈ సారి జరిగిన ఎన్నికలు చెప్పకనే చెప్తున్నాయి...

- సీపీఐ - 79,636, జలగం - 53,095, బీఆర్ఎస్ - 37,427 ఓట్లు దక్కాయి. సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు తన సమీప ప్రత్యర్థులు జలగం వెంకటరావు, వనమా వెంకటేశ్వరరావులపై రౌండ్ల వారీగా సాధించిన ఓట్ల మెజార్టీ వివరాలు ఇలా ఉన్నాయి...

| రౌండ్స్ | మెజార్టీ |
|---|---|
| 1వ రౌండ్ | 2852 |
| 2వ రౌండ్ | 6392 |
| 3వ రౌండ్ | 9200 |
| 4వ రౌండ్ | 13,563 |
| 5వ రౌండ్ | 16,449 |
| 6వ రౌండ్ | 19,433 |
| 7వ రౌండ్ | 21,408 |
| 8వ రౌండ్ | 22,169 |
| 9వ రౌండ్ | 23,224 |
| 10వ రౌండ్ | 23,089 |
| 11వ రౌండ్ | 22,529 |
| 12వ రౌండ్ | 22,498 |
| 13వ రౌండ్ | 21,981 |
| 14వ రౌండ్ | 21,859 |
| 15వ రౌండ్ | 22,125 |
| 16వ రౌండ్ | 22,204 |
| 17వ రౌండ్ | 23,768 |
| 18వ రౌండ్ | 26,090 |
| 19వ రౌండ్ | 26,541 |




**ఎవరికీ అర్థం కాదు... కొత్తగూడెం ఓటర్ల తీర్పు**

అసలు ఓటర్ల నాడి ఎవరికీ అర్థం కాదన్న విషయం అందరికీ తెలిసిందే అయినా కానీ ప్రత్యేకంగా రాష్ట్ర వ్యాప్తంగా చూసుకుంటే కొత్తగూడెం నియోజకవర్గ ఓటర్ల తీర్పు ఎవరికీ అంతుచిక్కని విధంగా ఉంది. ఎందుకంటే అసలు ఎవరిని గెలిపిస్తారు... ఎవరినీ ఓడిస్తారు.. ఎవరు అధికారంలోకి వస్తారు... తాము మొత్తం అభివృద్ధి చేశామని చెప్పినా కానీ పట్టించుకోకుండా ఎవరైతే తమకు మేలు చేస్తారని భావిస్తారో వారికే ఓట్లు వేస్తారని చెప్పకనే చెప్పేశారు. ఎందుకంటే గత నాలుగు సార్లు జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే మనకు అర్థమవుతుంది... 2009లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు, 2014లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా జలగం వెంకటరావు, 2018లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా వనమా వెంకటేశ్వరరావు, 2023 (తాజాగా) జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మరలా కూనంనేని సాంబశివరావుకు పట్టం కట్టారు. ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. అంటే ఒకసారి గెలిచిన నాయకుడు మరోసారి ఎన్నికల్లో గెలుస్తాడో లేదో... ఒక్కసారి అవకాశం ఇస్తే సదరు ఎమ్మెల్యే అభివృద్ధి చేశారా లేదా... చేస్తే ఎంత శాతం అభివృద్ధి జరిగింది.. అసలు ఆ నాయకుడిపై ఎంత అభిమానం ఉన్నా కానీ దాన్ని పక్కన పెట్టేసి కొత్త వారికి అవకాశం ఇస్తున్నారనే చెప్పాలి. ఈ నాలుగు సార్లుగా జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే ఏ ఒక్కరు కూడా వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా అయిన దాఖలాలు కనపడటం లేదు. సరైన నాయకుడు ఎవరో తమకు తెలుసునని, మీరెన్ని నక్కజిత్తులు ప్రదర్శించినా కానీ... చేయని పనులను చేశామని చెప్పినా కానీ మీ మాటలు మేం లెక్కచేయము... మా తీర్పు ఇప్పుడు మాకోసం పనిచేసే వారు ఎవరో వారికేఅంటూ ఓట్ల ద్వారా నిరూపించేశారు...



**పాత్రికేయుడిగా కూనంనేని ప్రస్థానం...**

డిగ్రీ పూర్తి చేసిన తర్వాత కూనంనేని ప్రస్థానం పాత్రికేయుడిగా ప్రారంభమైంది. విశాలాంధ్ర హైదరాబాద్‌లో ఆయన సబ్ ఎడిటర్ ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. 1980 దశకంలో కొత్తగూడెంలో విశాలాంధ్ర విలేఖరిగా పనిచేసేందుకు వచ్చిన ఆయన అత్యంత చురుకుగా వ్యవహరిసూనత అనతి కాలంలోనే సమస్యలపై అవగాహన పెంచుకొని ఆయన రాసిన వార్తలు అప్పట్లో తీవ్ర చర్చనీయాంశాలయ్యాయి. పార్టీ సభ్యునిగా అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించిన కూనంనేని సీపీఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1987లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన మండల పరిషత్ ఎన్నికల్లో కొత్తగూడెం మండల తొలి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అప్పట్లో ఆయన ఎన్నిక ఒక చారిత్రక అంశంగా చెప్పకున్నారు. ఆయనర మండలాధ్యక్షుడిగా ఉన్న సమయంలో రామాంజనేయ కాలనీ సహా పలు కాలనీలను నిర్మించారు. కొత్తగూడెం పట్టణ విస్తరికి కృషి చేశారు. జిల్లాపరిషత్ సమావేశంలో తనదైన బాణీలో సాంబశివరావు సమస్యలను ప్రస్తావించి పలువురి ప్రశంసలు పొందారు. 1999, 2004 ఎన్నికల్లో సుజాతనగర్ నుంచి పోటీ చేసిన ఆయన ఓటమి చవిచూశారు. 2009లో కొత్తగూడెం నుంచి అప్పటి మంత్రి వనమా వెంకటేశ్వరరావును ఓడించి శాసనసభకు ఎన్నికయ్యారు. శాసనసభలో సీపీఐ పక్ష ఉప నాయకుడిగా పనిచేసిన కూనంనేని బయ్యారం సహా పలు సమస్యలను ప్రస్తావించి ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. బయ్యారం ఐరన్ ఓర్ పోరాటం సెగ కేంద్రాన్ని తాకిన విషయం ఉమ్మడి రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదు. 2014లో ఓటమి చెందిన కూనంనేని 2018 ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్ మధ్య అవగాహన ఉండటంతో కొత్తగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ ఒప్పందంలో భాగంగా సీపీఐకి కొత్తగూడెం స్థానం కేటాయించడంతో కూనంనేని సాంబశివరావు 26,541 ఓట్ల మెజార్టీతో తన సమీప ప్రత్యర్థి జలగం వెంకటరావుపై, సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుపై 42,209 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

**26,541 ఓట్ల మెజార్టీతో కూనంనేని ఘన విజయం...**

కొత్తగూడెం అసెంబ్లీ ఎన్నికల్లో కూనంనేని సాంబశివరావు అఖండ మెజార్టీతో గెలుపొందారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో ఏకంగా 26 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందడం ఇదే తొలిసారి అని చెప్పక తప్పదు. అసలు తనకు ఎవరూ ఎదురులేరని తనకు వచ్చిన మెజార్టీతో కూనంనేని సాంబశివరావు చెప్పకనే చెప్పన్నారు. కూనంనేని సాంబశివరావుకు వచ్చిన ఓట్ల మెజార్టీని చూసిన అవాక్కయ్యారు. ఏ పది వేలు, లేక ఐదు వేల మెజార్టీ వస్తుందని భావించిన వారంతా అవాక్కయ్యేలా మెజార్టీ ఓట్లు కూనంనేనికి వచ్చాయి. ఇదే కాకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వారా కూడా కూనంనేని సాంబశివరావుకు అందరికీ పోలైన ఓట్ల కంటే రెండు ఓట్లు అధికంగా వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ ద్వారా మొత్తం 1707 పోలవగా ఇందులో బీఆర్ఎస్‌కు 127 ఓట్లు, సీపీఐకి 689 ఓట్లు, జలగంకు 687 ఓట్లు పోలయ్యాయి. తన సమీప ప్రత్యర్థి జలగం వెంకటరావుపై కూనంనేని సాంబశివరావు రెండు ఓట్లు ఆధిక్యత సాధించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు మొత్తం 37,427 ఓట్లు మాత్రమే లభించాయి. అంటే సిట్టింగ్ ఎమ్మెల్యేపై ఆయన 42,209 ఓట్లు అత్యధికంగా మెజార్టీ సాధించడంతో కూనంనేనికి ప్రజల్లో ఉన్న ఆదరణ ఏ మేరకు ఉందో ఓట్ల ద్వారా అవగతమైంది. సిట్టింగ్ ఎమ్మెల్యేపై ఏకంగా 42 వేల మెజార్టీ సాధించడం ఆషామాషీ కాదని పలువురు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో కూనంనేని సాంబశివరావు (సీపీఐ) - 79,636 ఓట్లు, జలగం వెంకటరావు (ఏఐఎఫ్‌బీ) - 52,973 ఓట్లు, వనమా వెంకటేశ్వరరావు (టీఆర్ఎస్) - 37,226 ఓట్లు, యెర్రా కామేష్ (బీఎస్పీ) - 1861 ఓట్లు, ఇమంది ఉదయ్‌కుమార్ (ఇండిపెండెంట్) - 877 ఓట్లు లభించాయి.




**మిత్రపక్షాల మద్దతుతో కూనంనేనికి భారీ మెజార్టీ**

కాంగ్రెస్ పార్టీ బలపర్చిన, సీపీఎం, టీడీపీ, టీజేఎఫ్, దళిత సంఘాలు మద్దతుతో బరిలో నిలిచిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అఖండ మెజార్టీతో విజయం సాధించారు. కనీవినీ ఎరుగని రీతిలో తన గెలుపు నల్లేరుపై నడకలా మారింది. కాంగ్రెస్ పార్టీతో పాటు మిత్రపక్షాలన్నీ కూనంనేని గెలుపు కోసం ఎనలేని కృషి చేశాయి. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా వెన్నంటే ఉండి కూనంనేని గెలుపుతో తనవంతు పాత్ర పోషించారని చెప్పక తప్పదు. అన్ని సంఘాలు కూనంనేనికి మద్దతు పలకడంతో పాటు అధికార పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా సరే ఓడించాలనే ప్రధాన ఉద్దేశంతోనే అందరూ కూనంనేనికి అండగా నిలిచారు. మిత్రపక్షాలన్నీ ఏకమై గట్టి పోటీ ఇచ్చాయి. కొత్తగూడెం నియోజకవర్గంలో గంటకో రాజకీయ సమీకరణాలు జరుగుతుండటం, ఎవరు పార్టీలో ఉంటారు, ఎవరు పార్టీని వీడి పోతారో తెలియని పరిస్థితి. సీపీఐ నుంచి కౌన్సిలర్లు, ఇతర ముఖ్య నాయకులు పార్టీ నుంచి వెళ్లిపోయినా కానీ కూనంనేనికి మెజార్టీ తగ్గలేదు. గంటకో పార్టీని మార్చే వారిని ఎవరూ నమ్మరని, ప్రజలు మంచితనానికి, మానవత్వానికి పట్టం కట్టారంటూ పలువురు చెప్తున్నారు.

**కొత్తగూడెం ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు: కూనంనేని సాంబశివరావు**

ప్రజలు మంచితనాన్ని, పార్టీ సిద్ధాంతాలను గౌరవిస్తున్నారు. ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు అని కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచలోని అనుబోస్ కాలేజీలో జరిగిన ఓట్ల లెక్కింపు అనంతరం అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఆయన మీడియాతో తన సంతోషాన్ని, ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేను సీపీఐ నుంచి పోటీ చేస్తే కాంగ్రెస్ సపోర్టు చేసింది. టీడీపీ కూడా స్వచ్ఛందంగా వచ్చి మద్దతు ఇచ్చింది. సీపీఎం కూడా మాకు అండగా నిలిచింది. ప్రజాపంథా, కమ్యూనిస్టు పార్టీలు, టీజేఎఫ్, దళిత సంఘాలు, వామపక్ష మేధావులు అందరూ ఏకమై కారును చిత్తుగా ఓడించాలని కంకణ బద్ధులై గెలుపుకోసం కృషి చేశారు. టీఆర్ఎస్ పాలన చూసి ప్రజలు విస్తు చెందారు. అందుకే మంచి నిర్ణయం తీసుకున్నారు. ప్రజలకు మంచి చేసే వారిని గెలిపించుకున్నారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల పొత్తు విజయం సాధించింది. కమ్యూనిస్టు పార్టీతో పొత్తు పెట్టుకోవడం, కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాలు, రాజకీయ మలుపులు, కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి బడా నాయకులు వచ్చి సమావేశాలు నిర్వహించడం ప్రజలు, ఓటర్లలో మరింత చైతన్యాన్ని తీసుకొచ్చాయి. తెలంగాణ రాష్ట్రానికి మంచి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుంది. తెలంగాణ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోలేక పోయారు కేసీఆర్. ప్రజలకు మోసం చేశారు. కేసీఆర్ మంచి పనులు చేసి ఉంటే ప్రజలు ఎందుకు ఇలాంటి తీర్పు ఇస్తారు. కేసీఆర్ గారు గతాన్ని మర్చిపోయారు. ఉద్యమ పార్టీగా ప్రారంభించి ప్రజలకు చెప్పిన విధంగా కాకుండా తనకు నచ్చిన విధంగానే చేశారు. ఉద్యమాన్ని అడ్డంపెట్టుకొని రెండుసార్లు గద్దె ఎక్కారు.. మూడోసారి కూడా తనకే వస్తుందని ఆశపడ్డారు కానీ ప్రజలు అన్ని గమనించి, ఎవరైతే తమకు న్యాయం జరుగుతుందని భావించారో వారికే అవకాశం ఇచ్చారు. కుటుంబ పాలన వద్దని ఓట్ల ద్వారా తీర్పు ఇచ్చేశారు. నాకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన కొత్తగూడెం ప్రజలకు పేరుపేరున ధన్యవాదాలు... నా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ప్రజాపంథ, టీజేఎఫ్, దళిత సంఘాల నాయకులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పొంగులేటి క్యాంపు కార్యాలయం వద్ద సంబురాలు



**కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:**
కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు భారీ మెజార్టీతో గెలుపొందడంతో సంబురాలు అంబరాన్నంటాయి. విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, ఆళ్ల మురళి, ఇతర నాయకులు అందరూ రంగులు చల్లుకుంటూ స్వీట్లు తినిపించారు. బాణసంచాలు కాల్చారు. నియోజకవర్గంలో, రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడుతూ రాష్ట్ర ప్రజలు బ్రహ్మాండమైన మెజార్టీతో కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్వాల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ



**పాల్వంచ, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:**
పాల్వంచ సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం పాల్వంచలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, కారును చిత్తుగా ఓడించి అధికారం చేపట్టబోతుందని అన్నారు. బాణసంచాలు కాల్చి రంగులు చల్లుకున్నారు. అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.జై కాంగ్రెస్... జైజై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణఅధ్యక్షుడు నూకల. రంగారావు,నాయకులు పాల్గొన్నారు.

## రామయ్యను దర్శించుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ పొదెం వీరయ్యలకు దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకస్వాములు దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.





## అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులు

### కూనంనేని వర్గీయులపై లాఠీఛార్జ్





**పాల్వంచ రూరల్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:**
కొత్తగూడెం నియోజకవర్గం సీపీఐ అభ్యర్థి కూనంనేని గెలుపుతో సంబురాలు జరుపుకుంటున్న అభిమానులు, కార్యకర్తలపై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి లాఠీఛార్జి చేయడంపై కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, సీపీఐ పార్టీ అభిమానులు, నాయకులు తీవ్రంగా ఖండించారు. పాల్వంచ పట్టణం అల్లూరి సెంటర్‌లో కూనంనేని గెలుపును కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకునే క్రమంలో రోడ్డుపై బాణసంచా కాల్చే క్రమంలో పోలీసులు అడ్డగించి సర్దిజెప్పకుండా విచక్షణారహితంగా నాయకులపై దాడి చేయడం జరిగింది. దాడికి గురైన వారిలో టీడీపీ నాయకుడు నల్లమల్ల వేణు, శ్రీరు రవి, వీరమాచినేని నరేష్‌కుమార్‌లో ఉన్నారు. దాడి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, టీడీపీ నాయకుడు కనగాల అనంతరాములు ఘటన స్థలానికి చేరుకొని పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.

## ఓటర్లందరికీ ధన్యవాదాలు

**కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:**



సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అఖండ మెజార్టీతో గెలుపొందడానికి ఓట్లు వేసిన ఓటర్లందరికీ సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ధన్యవాదాలు తెలిపారు. కూనంనేని గెలుపుకోసం మీరు అందించిన ప్రత్యక్ష, పరోక్ష సహాయ, సహకారాలకు అభినందనలు తెలిపారు. మేం ఊహించిన దానికంటే అత్యధికంగా మెజార్టీని ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది.

## జయవీర్‌రెడ్డి గెలుపు పట్ల కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**నిడమనూరు, నవంబరు 29, ప్రభాతవార్త:**
నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి 55,849 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడం పట్ల ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ తీసి బాణాసంచాకాలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. కొన్ని గ్రామాల్లో కేక్‌కట్ చేసి కాంగ్రెస్ పార్టీ అభిమానులు, పార్టీ నాయకులతో కలిసి సంబురాలు జరుపుకున్నారు. 12 స్థానాలకు గాను 11 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సతీష్, విశ్వనాథుల రమేష్, మేరెడ్డి వెంకటరెడ్డి, రాహుల్, ఉన్నం చిన్న వీరయ్య, మంగినపల్లి వెంకటయ్య, ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ మెరుగు మధు, కుందూరు లక్ష్మారెడ్డి, శ్యామ్, గడ్డం శ్రీను, కొత్తపల్లి యాదగిరి, చిత్రం మల్లయ్య, తుకారాం కాశయ్య, నాగేందర్ ఉన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి భద్రాచలం పట్టణంలోని వెంకటేశ్వరరావు కాలనీకు చెందిన శ్రీనివాసరావు, నాగజ్యోతి దంపతులు రూ.1,01,11లను దర్శించుకున్నారు. ఆదివారం సాయంత్రం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.




## రాష్ట్రంలో కాంగ్రెస్ హవా...

### సంబురాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు



**చండ్రుగొండ, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు ఆదివారం వెలువడ్డాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 65 పైగా సీట్లు సాధించి ప్రభుత్వం ఏర్పాటుకై దాదాపు ముహుర్తం కూడా ఖరారు చేయడంతో చండ్రుగొండ మండల కేంద్రంలో సంబురాలు అంబరాన్నంటాయి. కాంగ్రెస్ శ్రేణులు మిఠాయిలు తినిపించుకుంటూ రంగులు పూసుకుంటూ బాణసంచా కాల్చారు. ముఖ్యంగా అశ్వారావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా జారె ఆదినారాయణ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో తమ నాయకుడు గెలుపు కోసం ఓట్లు వేసిన మండలంలోని ప్రజలందరికీ కాంగ్రెస్ ముఖ్య నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐదో తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి ర్యాలీలు, ఉత్సాహాలు జరిపేందుకు పర్మిషన్ లేకపోవడంతో అధికారికంగా ఉత్సవాలు నిర్వహించలేకపోతున్నామంటూ తెలిపారు. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలువురు తెలిపారు.

## అంబరాన్నంటిన సంబురాలు

### మాజీ ఎంపీటీసీ బదావత్ వెంకన్న ఆధ్వర్యంలో బాణసంచా

**చుంచుపల్లి, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:**
కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కూనంనేని సాంబశివరావు భారీ మెజార్టీతో విజయం సాధించారు. దీంతో సీపీఐ శ్రేణుల్లో కొత్త జోష్ మొదలైంది. ప్రజలు సరైన నాయకుడిని ఎన్నుకున్నారని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపద్యంలో ఆదివారం రాత్రి మాజీ ఎంపీటీసీ బదావత్ వెంకన్న ఆధ్వర్యంలో ఎన్‌కే నగర్ బదావత్ తండా పంచాయతీలో బాణసంచా కాల్చారు. సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ, సీనియర్ నాయకులు వార్డు మెంబర్లు బదావత్ రాములు, రాంజీ, నందా, రంగ, మురళి, అప్పారావులు పాల్గొన్నారు.





# ఓట్ల ఉప్పెన



## వెల్లువెత్తిన ప్రజా వ్యతిరేకత

## కారు పార్టీపై ప్రజల కన్నెర్ర

## 9 స్థానాల్లో హస్తం హవా

## భారీ మెజారిటీతో పట్టం కట్టిన ప్రజలు

ప్రభాతవార్త, ఖమ్మం/కొత్తగూడెం

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించింది. 10కి 9 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. భద్రాచలం మినహా అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఇల్లందులో 57 వేల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య ఘన విజయం సాధించగా పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి 56 వేల మెజార్టీతో విజయం సాధించారు. ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావుకు 50 వేల ఓట్ల మెజార్టీ సాధించారు. మధిరలో మల్లు భట్టి విక్రమార్కకు 33 వేల మెజార్టీ రాగా, అశ్వారావుపేట లో జారె ఆదినారాయణకు 28 వేల ఓట్ల మెజార్టీ రాగా, పినపాకలో పాయం వెంకటేశ్వర్లుకు 34 వేల ఓట్ల మెజార్టీ వచ్చింది. వైరాలో కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ 33 వేల మెజార్టీ రాగా, కొత్తగూడెంలో కాంగ్రెస్ బలపరి చిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు 26 వేల మెజార్టీతో గెలుపొందారు. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కేవలం ఖమ్మం అసెంబ్లీ స్థానంలోనే బీఆర్ఎస్ విజయం సాధించగా, ప్రస్తుత ఎన్నికల్లోనూ భద్రాచలం మాత్రమే గెలచి గత ఫలితాలను పునరావృతం చేసుకున్నట్లయింది.**



### ఖమ్మం..

ఖమ్మంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌పై 49,381 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నియోజకవర్గంలో మొత్తం 3 లక్షల 22 వేల 996 ఓట్లు ఉండగా, వీటిలో 2 లక్షల 36 వేల 224 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 32 మంది ఎన్నికల బరిలో దిగారు. తుమ్మల నాగేశ్వరరావుకు 1 లక్షా 36 వేల 16 ఓట్లు సాధించారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు 86 వేల 635 ఓట్లు లభించాయి. వీటిలో తుమ్మల నాగేశ్వరరావు 49381 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. బీజేపీ బలపరిచిన జనసేన అభ్యర్థి మిరియాల రామకృష్ణకు 4040 ఓట్లు లభించాయి. సీపీఎం అభ్యర్థి ఎర్రం శ్రీకాంత్‌కు 1940 ఓట్లు లభించాయి. బీఎస్పి అభ్యర్థి ఐతకాని శ్రీనివాస్‌గౌడ్ 619 ఓట్లు సాధించారు. నోటాకు 1925 ఓట్లు లభించాయి. చెల్లని ఓట్లు 44 నమోదైయ్యాయి.



### పాలేరు..

పాలేరు నియోజకవర్గంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 56650 ఓట్ల భారీ మెజార్టీతో తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కందాల ఉపేంధర్ రెడ్డిపై విజయం సాధించారు. నియోకవర్గంలో మొత్తం 37 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో దిగారు. మొత్తం ఓటర్లు 2 లక్షల 36 వేల 451 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 2 లక్షల 15 వేల 969 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పొంగులేటి శ్రీనివాసరెడ్డికి 1 లక్షా 27 వేల 820 ఓట్లు లభించగా, కందాల ఉపేందర్‌రెడ్డికి 71 వేల 170 ఓట్లు సాధించారు. వీటిలో పొంగులేటి శ్రీనివాసరెడ్డికి 56650 ఓట్ల మెజార్టీని కైవశం చేసుకున్నారు. బీఎస్‌పి అభ్యర్థి అల్లిక వెంకటేశ్వర్లుకు 2095 ఓట్లు లభించాయి.సీపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు 5308 ఓట్లు సాధించారు. బీజేపీ అభ్యర్థి నున్నా రవి కుమార్‌కు 1815 ఓట్లు లభించాయి.

నోటాకు 518 ఓట్లు లభించగా, చెల్లనివి 157 నమోదైయ్యాయి.



### సత్తుపల్లి..

సత్తుపల్లి నియోజకవర్గంలో మొత్తం 23 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2 లక్షల 43వేల 220 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 2 లక్షల 14వేల 714 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికల బరిలో దిగిన డా. మట్టా రాఘమయికి 1 లక్షా 11 వేల 245 ఓట్లు లభించాయి.

తన సమీప బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య 91 వేల 805 ఓట్లు మాత్రమే సాధింకోగలిగారు. మట్టా రాఘమయికి 19వేల

440 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించి సండ్ర వెంకట వీరయ్యను మట్టి కరిపించారు. బీఎస్పీ అభ్యర్థి శీలం వెంకటేశ్వరరావుకు 1415 ఓట్లు లభించాయి. సీపిఎం అ భ్యర్థి మాచర్ల భారతి 1225 ఓట్లు సాధించారు. బీజేపీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు 1882 ఓట్లు సాధించారు. నోటాకు 630 ఓట్లు నమోదు కాగా, చెల్లని ఓట్లు 38 లభించాయి.



### మధిర

మధిర నియోజకవర్గంలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మరో సారి తిరుగులేని విజయాన్నిసొంతం చేసుకున్నారు. గతంలో తలపడిన తన సమీప అధికారపార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజుపై 35452 ఓట్ల భారీ మెజార్టీతో విజయ దుందుబి మ్రోగించారు. నియోజకవర్గంలో మొత్తం 15 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో దిగారు. నియోజకవర్గంలో 2 లక్షల 21 వేల 473 మంది ఓటర్లు ఉండగా, 1 లక్షా 94 వేల 911 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క 1 లక్షా 8 వేల 970 ఓట్లు సాధించారు. తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజుకు 73 వేల 518 ఓట్లు లభించాయి. వీటిలో 35 వేల 452 ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ అ భ్యర్థి మల్లు భట్టి విక్రమార్క విజయకేతనం ఎగరవేశారు. ఈ ఎన్నికలో సీపిఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్‌కు 6575 ఓట్లు లభించాయి. బీజేపీ అభ్యర్థి పేరమళ్లపల్లి విజయ్ రాజు 2021 ఓట్లు సాధించారు. నోటాకు 1453 ఓట్లు పోలయ్యాయి. చెల్లని ఓట్లు 55 నమోదైయ్యాయి.



### వైరా

వైరానియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి భానోత్ మధన్‌లాల్‌పై 33 వేల 45 ఓట్లు మెజార్టీతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో 12 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. నియోజవర్గంలో మొత్తం 1 లక్షా 93 వేల 264 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1 లక్షా 68 వేల 177 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ 93 వేల 913 ఓట్లు సాధించారు. తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్‌కు 60 వేల 868 ఓట్లు లభించాయి.

వీటిలో 33045 భారీ మెజార్టీతో విజయ దుందుబీ మోగించారు. సిపిఎం అభ్యర్థి భూక్యా వీర భద్రం నాయక్‌కు 4439 ఓట్లు లభించాయి. బీజేపీ అభ్యర్థి భానోత్ రాంబాబుకు 1719 ఓట్లు సాధించారు. బీజేపీ బలపరిచిన జన సేనా అభ్యర్థి సంపత్ నాయక్ 2712 ఓట్లు సాధించారు. ఇక నోటాకు 1230 ఓట్లు లభించగా, చెల్లని ఓట్లు



### అశ్వారావుపేట

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా జారె ఆదినారాయణ ఘన విజయం సాధించారు. ఆయన సమీప బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చ నాగేశ్వరరావుపై దాదాపు 28905 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దీంతో బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా ద్వితియస్థానంలో నిలిచారు. మొత్తం 14 మంది పోటీ చేయగా మిగతా వారిలో సిపిఎం అభ్యర్థి పిట్టల అర్జునరావుకు 2266 ఓట్లు, జనసేన అభ్యర్థిని ముయ్యబోయిన ఉమాదేవికి 2281 ఓట్లు, బిఎస్పీ అభ్యర్థి మడకం ప్రసాద్‌కు 1418 ఓట్లు, నోటాకు 1215 ఓట్లు పోలయ్యాయి. పాల్వంచ అనుబోస్ కళాశాలలో జరిగిన కౌంటింగ్ కేంద్రం వద్ద విజయం అనంతరం జారె ఆదినారాయణకు అశ్వారావుపేట నియోజకరవ్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి రాంబాబు విజయ ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఇదిలా ఉండగా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇప్పటి వరకూ జరిగిన ఎన్నికలను గమనిస్తే ఇంత మెజార్టీతో విజయం దక్కడం ఇదే ప్రథమం.



### పినపాక

పినపాక నియోజకవర్గంలో 1,98,402 మంది ఓటర్లు ఉండగా ఎన్నికల్లో 80.13 శాతం ఓటింగ్ నమోదై 1,58,978 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా నమోదైన ఓట్లను కలపగా 1,59,883 ఓట్లు పరిగణలోకి వచ్చాయి. గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాల పరిధిలో 244 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు మొత్తం 18 రౌండ్ల కౌంటింగ్‌లోనూ ప్రతి రౌండ్‌లో తన ప్రత్యర్థిపై ఆధిక్యతను కొనసాగిస్తూ 34,506 ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావుపై పట్టు సాధించి విజయం కైవసం చేసుకున్నారు. బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో 56,004 ఓట్లు మాత్రమే రాగా కాంగ్రెస్‌కు 90,510 ఓట్లు వచ్చాయి. 3వ స్థానంలో నిలిచిన బీజేపీ అభ్యర్థికి కేవలం 2,627 మాత్రమే వచ్చాయి.



### కొత్తగూడెం

**- మరోసారి శాసనసభ్యుడిగా కూనంనేని సాంబశివరావు**

**- 26,541 ఓట్ల మెజార్టీతో కూనంనేని ఘన విజయం**

**- సీపీఐ - 79,636, జలగం - 53,095, బీఆర్ఎస్ - 37,427 ఓట్లు**

**- అధికార పార్టీని కాదని అక్కున చేర్చుకున్న కొత్తగూడెం ప్రజలు**

2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ ఒప్పందంలో భాగంగా సీపీఐకి కొత్తగూడెం స్థానం కేటాయించడంతో కూనంనేని సాంబశివరావు 26,541 ఓట్ల మెజార్టీతో తన సమీప ప్రత్యర్థి జలగం వెంకటరావుపై, సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుపై 42,209 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

- సీపీఐ - 79,636, జలగం - 53,095, బీఆర్ఎస్ - 37,427 ఓట్లు దక్కాయి.



### ఇల్లందు

ఇల్లెందు నియోకవర్గంలో అందరూ ఊహించినట్లే ఓటర్లు కారును పక్కకు నెట్టి..కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. మొత్తం 18 రౌండ్లలో ప్రతి రౌండ్లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించడం గమనార్హం. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య గట్టి పోటీ ఉటుందని ఎవ్వరు గెలిచినా స్వల్ప మెజారీటి వస్తుందని భావించినప్పటికీ అందుకు భిన్నంగా ఓటర్లు తీర్పునిచ్చి 57309 ఓట్ల మెజారిటీని ఇవ్వడం జరిగింది. పోస్టల్ బ్యాల‌ట్‌లలో సైతం మొత్తం 2075 ఓట్లకు కాంగ్రెస్ 1582, బీఆర్ఎస్ 402, ఇతరులు 191 ఓట్లను సాధించగా ఇందులోనూ కాంగ్రెస్ భారీ ఆధిక్యాన్ని చూపించింది. మొత్తంగా కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యకు 109171 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ హరిప్రియకు 51862 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య భారీ మెజారిటీతో విజయకేతం ఎగరవేశారు. గెలుపుపై ఎంతో నమ్మకంతో ఉన్న భారాసకు నియోజకవర్గ ఓటర్లు గట్టి షాక్‌నే ఇచ్చారనేది ఫలితాలను చూస్తే ఇట్టే అర్థమౌతుంది.

# ఈ విజయం పినపాక ప్రజలకు అంకితం

-వెనుకబడిన రంగాల్లో పూర్తి అభివృద్ధి నా బాధ్యత -6 గ్యారంటీలు అమలుకు నాదే హామీ- పినపాక ఎమ్మెల్యే పాయం





*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 3*

పినపాక నియోజకవర్గం నుంచి మరోసారి ప్రజలకు సేవలు అందించేందుకు తనకు అవకాశం కల్పించిన నియోజకవర్గ ప్రజలకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నానని ఎమ్మెల్యేగా గెలుపొందిన పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. తెలంగాణ శాసన సభకు నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఆదివారం ప్రకటించిన అనంతరం పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ నుంచి ధృవీకరణ పత్రం అందుకున్న పాయం వెంకటేశ్వర్లు కౌంటింగ్ కేంద్రం వెలుపల విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పినపాక ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి సమస్యపట్ల సంపూర్ణ అవగాహన కలిగిన తాను వాటి సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిన అవకాశం ప్రజా సేవకు పూర్తి స్థాయిలో వినియోగం చేస్తానని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పూర్తి బాధ్యత తీసుకుంటున్న తాను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడుతున్న నూతన ప్రభుత్వం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతం చేస్తానని అన్నారు. ఎన్నికల సందర్భంగా పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలు అమలుకు తాను పూర్తి స్థాయిలో నియోజకవర్గ ప్రజలకు హామీ ఇస్తున్నానని అన్నారు. తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్త, ఓటు వేసిన ప్రతి ఓటర్‌కు రుణపడి ఉంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి పినపాక నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన అదిష్టానానికి, టికెట్ వచ్చేలా కృషి చేసిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తన గెలుపు బాధ్యత భుజానా వేసుకున్న డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పొలెబోయిన శ్రీవాణి, చందా సంతోష్, కాటిబోయిన నాగేశ్వరరావు, బట్ట విజయ్‌గాంధీతోపాటు సీనియర్ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, కేవీ రావు, పీరినాకి నవీన్, పుచ్చకాయల శంకర్, ఆయా మండలాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులతోపాటు పొత్తుకు సహకరించి తన విజయానికి కృషి చేసిన సీపీఐ నాయకులు అయోధన, టీడీపీ, జన సమితి, వైయస్సార్ టీపీ నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# మణుగూరులో కాంగ్రెస్ విజయోత్సవం





*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 3 :*

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు దిశగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ సంఖ్యలో గెలవడంతో పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ అభిమానులు ఆ పార్టీ విజయోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రధానంగా పినపాక నియోజకవర్గం నుండి కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొంది శాసన సభకు అడుగు పెడుతున్న సందర్భంగా కొత్త ఉత్సాహాన్ని నింపుకున్న కార్యకర్తలు తమ ఆనందాన్ని విజయం దక్కించుకున్న అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు సతీమణి, ఎంపీటీసీ పాయం ప్రమీలతో కలిసి పంచుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన సంప్రదాయ కొమ్ము నృత్యాలు చేస్తూ పాయం ఇంటి ఎదుట ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు.

## మండల వ్యాప్తంగా కాంగ్రెస్ సంబరాలు



*అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 03, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారే ఆదినారాయణ అత్యధిక మెజార్టి సాధించి విజయం సాధించిన సందర్భంగామండల వ్యాప్తంగా సంబరాలు జరుపుకున్నారు. అనుకున్న మెజారిటీ కంటే ఊహించని మెజారిటీ రావటంతోప్రజలు బిఆర్ఎస్ ను ఎంతగా వ్యతిరేకించారో అర్థం చేసుకోవాలని, మార్పు కోరుకున్న ప్రజల తీర్పు ఇలానేఉంటుందని, ఇది తెలంగాణా ప్రజల విజయమని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వనమా గాంధీ అన్నారు. జారే గెలుపు కోసం అహర్నిశలు శ్రమించినప్రతి నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పర్సా వెంకటేశ్వరరావు, భీముడు, సర్పంచ్ పద్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనకయ్యకు 8300 ఓట్ల మెజార్టీని ఇచ్చిన కామేపల్లి

*కామేపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ కు కంచుకోటగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేరొందిన కామేపల్లి మండలం ప్రతిష్టాత్మకంగా జరిగిన తెలంగాణ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్యకు అధిక మెజార్టీని ఇచ్చి సత్తాను చాటి చెప్పింది. మండలంలో 24 పంచాయతీల్లో 36 పోలింగ్ బూతుల్లోనూ మెజారిటీ ఇవ్వడంలో ముందంజలో నిలిచింది. మండల వ్యాప్తంగా మొత్తం 8300 ఓట్ల మెజార్టీని కోరం కనకయ్యకు అందించింది. గత చరిత్రను సైతం హస్తం శ్రేణులు తిరిగి తిరగరాశారు. దీంతో ఇప్పటికీ ఎప్పటికీ కూడా కామేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ మండలంగానే ఎన్నికల చరిత్రలో నిలుస్తుందని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదు. కోరం కనకయ్యకు అధిక మెజార్టీ ఇచ్చి అధికార పార్టీ అభ్యర్థిని ఓడించడంతో కాంగ్రెస్ శేణుల్లో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.






## మండలంలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



*అశ్వాపురం,డిసెంబర్09,ప్రభాతవార్త.*

సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ సాధించడంపట్ల మండల కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆదివారం ఉదయం నుండే టీవీల ముందు ఆసీనులైన కాంగ్రెస్ శ్రేణులు 11గంటలకే ఫలితాలను బట్టి రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం అంటూ సంబురాలు ప్రారంభించారు. మల్లెలమడుగులో యువకులు కాంగ్రెస్ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా పేల్చుతూ మిఠాయిలు పంచుతూ సంబురాలు జరుపుకున్నారు.

## ప్రజా క్షేత్రంలోనే ఉంటా: రేగా కాంతారావు



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 3 :*

పినపాక నియోజకవర్గానికి సాధ్యమైనంత మేరకు తన వంతు అభివృద్ధి చేసి చూపించానని ఆయినప్పటికీ ప్రజలు మార్పు కోరుకున్నారని ప్రజా తీర్పును స్వాగతిస్తున్నామని పేర్కొన్న బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు ఓడినప్పటికీ నిత్యం ప్రజా క్షేత్రంలోనే ఉంటానని తెలిపారు. తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేగా పినపాక నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన ఆదివారం కౌంటింగ్ అనంతరం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు ప్రతికూల ఫలితాలు అందించారని బీఆర్ఎస్ హయాంలో ప్రతి రంగం అభివృద్ధి చెందిందని తెలిపిన ఆయన గెలుపు ఓటములు తనకు సరిసమానమైవే అని పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం తన పాలనను ప్రజలకు ఏ విధంగా అందిస్తుందో చూడటంతోపాటు సమస్యలు తలెత్తినప్పుడు ప్రజల పక్షాన నిలబడేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని అన్నారు. ఓటమిని సమీక్షిస్తున్నానని లోపాలు సవరించుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంబురాలు



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 3 :*

తెలంగాణ ఎన్నికల్లో నియంత దొర పాలన గద్దె దించిన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఆదివారం మణుగూరు పట్టణంలో విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. తొలుత తెలంగాణ అమర వీరుడు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఉద్యమకారులు మాట్లాడుతూ ఉద్యమకారులను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు జైకొట్టిన ఓటర్లు

**-మొదటి రౌండ్ నుంచి కాంగ్రెస్‌దే ఆధిక్యం -కాంగ్రెస్‌కు 1,08,316, బీఆర్ఎస్‌కు 51,418 ఓట్లు**
**-56,898ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ జయభేరి -నియోజకవర్గంలో కారుకు గట్టిషాక్ ఇచ్చిన ఓటర్లు**



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఇల్లెందు నియోకవర్గంలో అందరూ ఊహించినట్లే ఓటర్లు కారును పక్కకు నెట్టి..కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. భావించినప్పటికీ అందుకు భిన్నంగా ఓటర్లు తీర్పునిచ్చి 56898 ఓట్ల మెజారిటీని ఇవ్వడం జరిగింది. పోస్టల్ బ్యాలెట్‌లలో సైతం మొత్తం 2075 ఓట్లకు కాంగ్రెస్ 1582, బీఆర్ఎస్ 402, ఇతరులు 191 ఓట్లను సాధించగా ఇందులోనూ కాంగ్రెస్ భారీ ఆధిక్యాన్ని చూపించింది. మొత్తంగా కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యకు 108316 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ హరిప్రియకు 51418 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య భారీ మెజారిటీతో విజయకేతం ఎగరవేశారు. గెలుపుపై ఎంతో నమ్మకంతో ఉన్న భారాసకు నియోజకవర్గ ఓటర్లు గట్టి షాక్‌నే ఇచ్చారనేది ఫలితాలను చూస్తే ఇట్టే అర్థమౌతుంది. నియోజకవర్గంలో మొత్తం 241 పోలింగ్ బూతులకు సంబందించి 18 రౌండ్లలో అభ్యర్థులు సాధించిన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి...

| రౌండ్ నెం. | కాంగ్రెస్ | భారాస | కాంగ్రెస్ ఆధిక్యం |
|---|---|---|---|
| 01 | 5720 | 3190 | 2530 |
| 02 | 11975 | 5040 | 6564 |
| 03 | 18046 | 8424 | 9622 |
| 04 | 23752 | 10110 | 13642 |
| 05 | 29583 | 12213 | 17370 |
| 06 | 35748 | 14387 | 21361 |
| 07 | 42258 | 16934 | 25324 |
| 08 | 47205 | 19669 | 27536 |
| 09 | 53201 | 22256 | 30945 |
| 10 | 60933 | 24425 | 37508 |
| 11 | 66892 | 28824 | 38068 |
| 12 | 71359 | 33289 | 38070 |
| 13 | 78127 | 37451 | 40676 |
| 14 | 85664 | 40195 | 45469 |
| 15 | 91462 | 42840 | 48622 |
| 16 | 98551 | 46551 | 52043 |
| 17 | 105365 | 50230 | 55135 |
| 18 | 106734 | 51460 | 56129 |






నియోజకవర్గంలోని బయ్యారం, ఇల్లెందు, టేకులపల్లి, గార్ల, కామేపల్లి మండలాలకు సంబందించి మొత్తం 241 పోలింగ్ బూతులకు సంబందించి ఏ ఒక్క బూతులో కూడా కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యకు కారు పార్టీ అభ్యర్థి హరిప్రియ పోటీ ఇవ్వలేకపోయింది. మొత్తం 18 రౌండ్లలో ప్రతి రౌండ్లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించడం గమనార్హం. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య గట్టి పోటీ ఉటుందని ఎవ్వరు గెలిచినా స్వల్ప మెజారీటి వస్తుందని




## గెలుపును ముందే చెప్పిన వార్త




**కామేపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:**
కామేపల్లి మండల ఓటర్లు అసెంబ్లీ పోరులో విలక్షణమైన తీర్పును ఇవ్వటమేగాక ఇల ్లందు బరిలో నిలిచిన సమరంలో అభ్యర్థుల



గెలుపోటములను కూడా నిర్దేశించేది కూడా కామేపల్లి ఓటర్లేనని వార్త తెలుగు జాతీయ దినపత్రిక మూడు రోజుల ముందుగానే ప్రజల ముందు ఉంచటం జరిగింది.హోరాహోరీగా సాగిన ఫలితాల వెల్లడిలో మండల ఓటర్ల విలక్షణమైన తీర్పు, మండల ఓటర్లు అత్యధికంగా ఓట్లు వేయడంతో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య గెలవటం, అధికార పార్టీ అభ్యర్థి బాణోత్ హరిప్రియ పరాజయం కావటం జరిగింది.



# షాడో నియంతృత్వపోకడతోనే భారాస ఓటమి

**-బాహాటంగా పేర్కొంటున్న భారాస శ్రేణులు -ప్రజావ్యతిరేకతతోనే హస్తంకు జైకొట్టిన ఓటర్లు -కోరం గెలుపుతో నాయకుల సంబురాలు**

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఇల్లెందులో ఐదేళ్లుగా షాడో ఎమ్మెల్యేగా వ్యవహారశైలితో విసుగుచెందిన ప్రజలు ఓట్ల రూపంలో తగిన గుణపాఠం చెప్పారనే చెప్పొచ్చు...షాడో నియంతృత్వ ఒంటెద్దు పోకడతోనే భారాస పరాజయం పాలైందని ఆ పార్టీ నేతలే బాహాటంగా మాట్లాడుకుంటుండం చెప్పుకోదగ్గ విషయం..ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నియంతపాలనను తట్టుకోలేమని ఆత్మాభిమానాన్ని చంపుకొని ఉండలేమని కొంత మంది ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలు సైతం పార్టీని వీడి హస్తం గూటికి చేరారు. వారి బాటలోనే నియోజకవర్గం వ్యాప్తంగా అసంతృప్తులు ఒక్కరొక్కరిగా పార్టీని వీడటంతో గులాభీ దళం పలుచపడటంతో పాటు పార్టీ గెలుపుపై ఆశలు సన్నగిల్లుతూ వచ్చాయి. ఐనా భారాస గెలుపు ఖాయమంటూ విస్తృతంగా ప్రచారం నిర్వహించినప్పటికీ ప్రచారంలో వేసిన పాచికలు పారకపోగా చివరకు ఓటమి తప్పదనే విషయాన్ని గ్రహించిన షాడో తనదైన శైలిలో అడుగులు వెనక్కివేస్తూ నాయకుల్లో మాత్రం ఉత్సాహాన్ని నింపే ప్రయత్నం చేశారు. చివరకు నాయకులకు సైతం డబ్బుల రూపంలో షాక్ ఇచ్చిన తరుణంలో నాయకులు సైతం ఓటమి తప్పదనే



విషయాన్ని గ్రహించారు. స్వయంకృతాపరాధంతో గెలిచే సీటును కోల్పోతున్నామని పార్టీకి విజ్ఞతగా పనిచేసిన నాయకులు, కార్యకర్తలు ఆవేదనకు లోనయ్యారనడంతో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఇదే విషయాన్ని గ్రహించిన కాంగ్రెస్ తమదైన శైలిలో చాపకిందనీరులా ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజలను తమవైపుకు తిప్పుకోవడంలో పూర్తిగా విజయం సాధించారనే చెప్పుకోవచ్చు. కాంగ్రెస్ అభ్యర్థిగా కోరంను ప్రకటించినప్పటికీ గెలుపుపై అంతధీమా లేనప్పటికీ పొంగులేటి అండ ఇల్లెందు ఛైర్మెన్ చేరిక, కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల అవిశ్రామ కృషితో ఊహించని రీతిలో భారీ మెజార్టీతో విజయం సాధించడం గమనార్హం. నియోజకవర్గంలోని బయ్యారం, ఇల్లెందు, టేకులపల్లి, గార్ల, కామేపల్లి ఇలా మండలం ఏదైనా ఓటర్లు మాత్రం కాంగ్రెస్‌కే జైకొట్టడంతో కారు బొక్కబోర్లా పడిందనేది వాస్తవం. ఏది ఏమైనా ఇల్లెందులో నియంతపాలనకు కాంగ్రెస్ రూపంలో కోరం అడ్డుకట్ట వేశారని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**చరిత్ర సృష్టించిన కాంగ్రెస్..**

ఇల్లెందులో కాంగ్రెస్ హ్యాట్రిక్ విజయం సాధించడంతోపాటు చరిత్ర సృష్టించిందనే చెప్పొచ్చు. ఇప్పటి వరకు ఇల్లెందులో ఒక పార్టీ గెలిస్తే అందుకు భిన్నంగా రాష్ట్రంలో మరో పార్టీ అధికారంలోకి వచ్చేది. దీంతో ఇల్లెందు అభివృద్ధికి నోచుకోకుండా ఉందనేది అందరి మాట. 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు కోరం కనకయ్య, బాణోతు హరిప్రియ గెలిచినప్పటికీ అభివృద్ధి నినాదంతో అధికార పార్టీలోకి వెళ్లారు. కానీ ఈ దఫా హోరాహోరిగా ఎన్నికలు జరుగుతున్నప్పటికీ ప్రజలు మాత్రం ఇక్కడ గెలిచే పార్టీ ప్రభుత్వంలో ఉండదని నిర్ణయించుకున్నప్పటికీ అందుకు భిన్నంగా ఇల్లెందులో కాంగ్రెస్, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రానుండటంతో కాంగ్రెస్ చరిత్రను తిరగరాసిందంటూ చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా





ఇల్లెందులో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతో ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ జెండాను ఎగరవేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇక నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు గెలుపు ఆస్వాదిస్తూ బాణాసంచా పేలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ, రంగులు పూసుకుంటూ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

**ప్రజలు మార్పును కోరుకున్నారు: కోరం**



పదేళ్ల నియంతపాలనను నిరసిస్తూ ప్రజలు మార్పు కోరు కున్నారని అందుకే కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇల్లెందులో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తాం. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. ఇల్లెందును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా.

# గణపురం గడ్డపై సత్తన్న కాంగ్రెస్ జండా

-గణపురంలో కాంగ్రెస్ పార్టీ జోష్..
-గణపురం, బుద్ధారంలో నాయకుల సంబరాలు

గణపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

గణపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపొందడంతో మండల మొత్తం సంబరాలు జరుపుకున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణా రెడ్డిపై గండ్ర సత్యనారాయణ రావు 50వేల మెజార్టీ పైచిలుకుతో గెలుపొందడంతో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. సత్యనారాయణ రావు మండలమైన గణపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మధ్యాహ్నం ఐదు గంటల నుంచి రాత్రి 12గంటల వరకు ఘనంగా సత్యనారాయణ రావు గెలుపుపై సంబరాలు జరుపుకున్నారు. సత్యనారాయణ రావు తన జీవిత ఆశయమైనటువంటి గెలుపును సాధించారని, తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజల ఆశయాలను సత్యనారాయణ రావు తీర్చాలని తెలిపారు. నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుంది. దీంతో కాంగ్రెస్ శ్రేణులు మరింత రెట్టింపు ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగపల్లి వేణుగోపాలరావు, కట్కూరి



శ్రీనివాస్, దూడపాక శంకర్, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, మామిళ్ల మల్లిఖార్జున్, ఆవుల రవి కిరణ్, పింగిలి సాధన్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రెడ్డి, పోశాల మహేష్, జోడు ప్రదీప్, దేసు ప్రదీప్, గొర్రె ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలు



మల్హర్‌రావు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూర్ కూడలిలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు దెంచనాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి అనుపెద్ది రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా అమరుడు కాసోజు శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య హాజరై మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 సంవత్సరంలో డిల్లీలో ప్రాణ త్యాగం చేసిన విశ్వబ్రాహ్మణ బీసీ ముద్దుబిడ్డ కాసోజు శ్రీకాంత చారి తొలి అమరుడుని, రాష్ట్ర సాధనలో నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు నేనున్నాను అని ముందుకొచ్చి ప్రజల ఆశయాల కోసం ప్రత్యేక రాష్ట్రం గురించి తెలంగాణ రాష్ట్రం కావాలని రాష్ట్ర ప్రజలు, విద్యార్థులకు ఉద్యోగాలు రాక చాలా ఇబ్బంది పడ్డారు. కానీ ఎందరో మేధావులు అగ్ర నాయకుల వెనుకడుగు వేసిన తరుణంలో నేనున్నాను అని ముందుకు వచ్చి మన రాష్ట్రం గురించి తెలంగాణ సాధనలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంత చారి ఆశయాలను కొనసాగించాలని, వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు చంద్ర చారి, సీనియర్ నాయకులు బ్రహ్మచారి, తిరుపతి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాము, మహేష్, రమణ చారి, సమ్మయ్య, మల్లయ్య, బీసీ సంఘం మండల సీనియర్ నాయకులు భద్రపు సమ్మయ్య, రాజమొగిలి, ఎస్సీ ముత్తయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

చిట్యాల, డిసెంబర్ 3, ప్రభాతవార్త

తెలంగాణ శాసనసభ ఎన్నికల ఫలితాలు భూపాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించడం, కార్యకర్తలలో జోష్ నింపింది. మండలకేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ అధిక శాసనసభ స్థానాలను కైవసం చేసుకోని, అధికారంలోకి రావడాన్ని హర్షిస్తూ ఆదివారం మండలకేంద్రంతో పాటు పలు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు చేస్తూ బాణసంచా కాలుస్తూ విజయోత్సవ ర్యాలీలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే



అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణ రావు గెలుపుతో సమిష్టి విజయంగా భావిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీగా ఓట్లు రావడం పార్టీ కార్యకర్తలు స్వీట్లను పంచుకుంటూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ముకిరాల మధువంశీ కృష్ణ, కామిడి రత్నాకర్ రెడ్డి, గుండెకారి శ్రీనివాస్, కసిరెడ్డి సాయిసుధా-రత్నాకర్ రెడ్డి, కాటేవుల సాయిలు, మూల శంకర్ గౌడ్, గడ్డం కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, బుర్ర లక్ష్మణ్, బుర్ర శ్రీనివాస్, అల్లం రాజు, బొజ్జం వేణు, చిలకల రాయకొమురు, గంగాధర్, రవీందర్, బుర్ర మల్లేష్, చిలుముల రాజమౌళి, క్యాతం రాజు, జంగా శ్రీధర్, మార్కండేయ, శృంగారపు రంగాచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడిపల్లి ఉసిరిక వనంలో ఆధ్యాత్మిక శోభ..

-కుటుంబ సమేతంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు, వన భోజనాలు

కాటారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

కాటారం మండలంలోని మేడిపల్లి అటవీలో గల ఉసిరిక వనంలో ఆదివారం కిరాణ వర్తక సంఘం అధ్యక్షులు కలికోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, వన భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కిరాణ వర్తక సంఘం నాయకులు, సభ్యులు కుటుంబ సమేతంగా చేరుకొని పలు ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు. ఆధ్యాత్మికతతో ఉంటూ స్వామి వారిని వేడుకున్నారు. అనంతరం ఉసిరిక వనంలో ఏర్పాటు చేసిన వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు గంగిరెడ్డి లచ్చిరెడ్డి, అధ్యక్షులు కలికోట శ్రీనివాస్, దారం నగేష్ కుమార్, చిట్టూరి శ్రీనివాస్, శనిగరం మల్లారెడ్డి, ఇండ్ల మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, కట్ల రాజయ్య, తోడె రాజిరెడ్డి, కిరాణ దుకాణ యాజమానులు పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా కాంగ్రెస్ జోరు



మల్హర్‌రావు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో గల మల్హర్‌రావు మండలంలోని 15గ్రామ పంచాయతీలలో 22పోలింగ్ బూతుల ద్వారా నిర్వహించిన ఎన్నికల్లో ఈసారి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచింది. మండలంలో 18,431మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా అందులో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్‌కు 9,977ఓట్లు, బిఆర్ఎస్‌కు 6,811ఓట్లు, బిజేపికి 465ఓట్లు, బిఎస్‌పికి 210ఓట్లు పోలయ్యాయి. దీంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్‌కు 3,166ఓట్ల మెజారిటీ కైవసం చేసుకుంది. ఎప్పుడూ కూడా బిఆర్ఎస్‌కు లీడ్ ఇచ్చే మండలకేంద్రమైన తాడిచర్ల ఈసారి మాత్రం కాంగ్రెస్‌కు 637ఓట్లు అధికంగా రావడం విశేషం. దీంతో మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకుల్లో నూతన ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



మొగుళ్లపల్లి (భూపాలపల్లి), డిసెంబర్ 3, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో పాటు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. వేడుకల్లో నాయకులు ఎర్రబెల్లి పున్నంచందర్ రావు, ఏలేటి శివారెడ్డి, రఫీ, రాము, పోలంపెల్లి శంకర్, కాట్ల శ్రీనివాస్, మేరే జయపాల్, నిమ్మల తిరుపతి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

తరిగొప్పుల, డిసెంబరు3 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం



సాధించి అధికారాన్ని హస్తగతం చేసుకున్న సందర్భంగా ఆదివారం స్థానిక అంబేద్కర్ కూడలివద్ద కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, బ్యాంగి శివకుమార్, సుంకరి యాదగిరి, శ్రవణ్‌రెడ్డి, దామెర లూకా, ఎడ్లనవీన్, అరుణ్‌రెడ్డి, ఉషాకిరణ్, అనిల్, రఘువంశీ పాల్గొన్నారు.

# రాందాస్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

### కారేపల్లిలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ

*కారేపల్లి,డిసెంబర్ 3, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వీర ప్రతాప్ టోనీ సురేందర్ మనియార్లు అన్నారు. వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రామదాసు నాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆదివారం మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి ప్రతాప్, టోనీ సురేందర్ మనీ ఆర్ సింగరేణి సర్పంచ్ ఆదేర్ల స్రవంతి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి కారేపల్లి గ్రామంలోని అన్ని వీధులను తిరుగుతూ కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ రంగులు పూసుకొని ర్యాలీ నిర్వహించారు బాణసంచా కాల్చి తమ సంతోషాలను పంచుకున్నారు. కాగా అప్పాయి గూడెం పంచాయతీ తులసియా తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సపావట్ నాగులు ఆధ్వర్యంలో తులసియా తండా నుంచి కారేపల్లి వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ



నిర్వహించి నినాదాలు చేశారు. సిపిఐ మండల కార్యదర్శి బోళ్ళ రామస్వామి ఆధ్వర్యంలో తాము మద్దతు తెలిపిన కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ గెలవడంతో సిపిఐ శ్రేణులు కారేపల్లి ప్రధాన మార్గంలో ద్విచక్ర వాహనంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో రాందాస్ నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి, రాందాస్ గెలుపులో భాగమైన తెలుగుదేశం,సిపిఐ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి పాలనపై విసిగి వేసారి పోయిన ప్రజలు కాంగ్రెస్తోనే మార్పు సాధ్యమని నమ్మి ఎన్నికలలో మెజారిటీ స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం తెలంగాణ బంగారు భవిష్యత్తుకు దిక్సూచిగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో సైతం అధికార పార్టీ నాయకుల అరాచకాలను సహించలేని ప్రజలు, అన్ని వర్గాలు ఏకమై రాందాస్ నాయక్ కు అత్యంత భారీ మెజరిటీని అందించారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను, ఇతర సంక్షేమ, అభివృద్ధి



పథకాలను అమలు చేస్తూ ప్రజలందరికీ ఇందిరమ్మ పాలనను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు, నాయకులు సురేందర్ మనియర్, ఇమ్మడి తిరుపతిరావు, సొసైటీ డైరెక్టర్ భానోత్ హీరాలాల్, తాజుద్దీన్, షేక్ మసీద్ పాషా. వార్డు సభ్యులు టంటం వెంకన్న, పాలిక లింగయ్య, సావిత్రి, సుధాకర్, బోళ్ళ వెంకటేష్, తురక అనిల్, కెతిమాళ్ళ సుధాకర్, రావుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అందరూ చేయతనివ్వాలి

*వైరా,డిసెంబర్03,ప్రభాతవార్త:*

దివ్యాంగులకు అందరూ చేయూతనివ్వాలని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే వారు కూడా సామాన్యులు మాదిరిగానే అన్ని రంగాల్లో రాణిస్తారని వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని వైరా భవిత కేంద్రంలోని విద్యార్థులైన పలువురు దివ్యాంగులు గాజుల రూతు, బానోతు పూజిత, నికిత గుర్నాదం, విజయ్ వారి ఇళ్ళకు తిరుగుతూ పండ్లు,బ్రెడ్స్ పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడారు. గతంలో కూడా పలు సందర్భాల్లో దివ్యాంగులకు వివిధ రకాలూ చేయూతనిచ్చామని వివిధ రకాలుగా వారికి ఆర్థిక సహాయాన్ని కూడా అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కార్యదర్శి అబ్బూరి రమేష్, మండల ఐఈడి ఉపాధ్యాయులు తాల్లూరి రవికుమార్, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన కొణిజర్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

### బాణసంచా, డప్పువాయిద్యాలు, డాన్స్‌లతో మారుమ్రోగిన కొణిజర్ల పరిసర గ్రామాలు

*కొణిజర్ల,డిసెంబర్03,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన ఎన్నికల లెక్కింపు ప్రక్రియలో ఎన్నికల కమీషన్ ప్రకటించిన తుది ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రేస్ పార్టీ ఘన విజయం సాధించడంతో అందులో భాగంగా వైరా నియోజకవర్గం నుండి



కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాలోతు రాందాస్‌నాయక్ గెలుపొందిన సందర్భంగా కొణిజర్ల మండలంలో గ్రామగ్రామాన కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పొత్తుల్లో భాగంగా ఉన్న సిపిఐ, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆనందోత్సాహంతో సంబరాలు నిర్వహించారు. కొణిజర్లలో కాంగ్రేస్ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకొని జై కాంగ్రేస్, జై రేవంత్‌రెడ్డి, జై



పొంగులేటి నినాదాలతో మారుమ్రోగించారు. అనంతరం డప్పు వాయిద్యాలు, డ్యాన్స్‌లతో, బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రేస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎనినకల్లో కాంగ్రేస్ సంపూర్ణ ఘన విజయం సాధించిన ఘనత తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధికే అంకితం అని తెలిపి కెసిఆర్ నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాల వలనే ప్రజలు విసిగి తగిన తీర్పునిచ్చి తగిన సమాధానం చెప్పారని, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పిన విధంగా ఖమ్మం ప్రజల తీర్పుకు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రేస్ పాలనలో తెలంగాణ ప్రజలు మెచ్చే విధంగా, ఆరు గ్యారంటీలు అమలు చేసి ముమ్ముందు తెలంగాణ ప్రజలు కోరుకున్న ఆకాంక్షలు పూర్తిస్థాయిలో నెరవేర్చి వారి ఋణం తీర్చుకుంటామని, ఈ విధంగా భారీ మెజారిటీతో పట్టం కట్టిన రాష్ట్ర ప్రజలకు, వైరా నియోజకవర్గ ప్రజలకు, ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌లకు పలువురు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల సర్పంచ్ జిల్లా సీనియర్ నాయకులు సూరంపల్లి రామారావు, కొణిజర్ల మండల కాంగ్రేస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, పెద్దమునగాల సర్పంచ్ కాంగ్రేస్ నాయకులు పరికపల్లి శ్రీనివాసరావు, కాంగ్రేస్ నాయకులు, ఎంపిపి గోసు మధు, వివిధ గ్రామాల కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు నిర్వహించారు.




## భూప్రకంపనాలతో భయాందోళన చెందిన మండలవాసులు

### ఏం జరుగుతుందో అని ప్రజల ఆందోళన

*కారేపలి, డిసెంబర్ 3, ప్రభాతవార్త :*

సింగరేణి మండలంలో పలు ప్రాంతాల్లో ఆదివారం ఉదయం భూ ప్రకంపనాలు రావడంతో మండల వాసులు తీవ్రభయాందోళనలకు గురయ్యారు కారేపల్లి పేరుపల్లి విశ్వనాథపల్లి భాగ్యనగర్ తండా ఉసిరికాయలపల్లి మాదారం పరిసర ప్రాంతాల్లో 9 గంటల సమయంలో కొద్ది సమయం భూమి కనిపించడంతో ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళనలకు గురయ్యారు కొన్ని ప్రాంతాలోలన భారీగా పెద్ద శబ్దం చేస్తూ పరిసరాలు ఊగిపోయాయి అదేవిధంగా కొన్ని ఇళ్లలో వస్తువులు కింద పడిపోయాయి. కారేపల్లి సమీపంలోని మాదారం డోలమైట్ మైన్ యందు బ్లాస్టింగ్ జరిగిందేమోనని పలువురు అనుకున్నారు కానీ ఆదివారం మైన్ కు సెలవు కావడంతో బ్లాస్టింగ్ జరగలేదు ఒకవైపు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో ఆసక్తి చూపుతున్న ప్రజలకు భూకంపం భయాందోళనలకు గురి చేసింది.

## కాంగ్రెస్ విజయం పట్ల సంబరాలు...



*కారేపలి, డిసెంబర్ 3, ప్రభాతవార్త :*

వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ 33 వేల పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కార్యకర్తలు మేళతాళాలతో, టపాసులు కాలుస్తూ ఊరేగింపుగా బయలుదేరి సండరాలు జరుపుకున్నారు. ఆదివారం శాసనసభ ఎన్నికల లెక్కింపులో వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మండలంలోని ఆ పార్టీ కార్యకర్తలు వర్షం వ్యక్తం చేసి సంబరాలు జరుపుకున్నారు. కారేపల్లి క్రాస్ రోడ్ లో విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ కి చెందిన సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీగా తరలివచ్చి జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేసి టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల సంక్షేమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దమ్మాలపాటి రాంబాబు. అజ్మీర నారాయణ, శంకర్, సూరపురెడ్డి మహిపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పురం గోవర్ధన్, గుగులోతు బిక్షం, సర్పంచ్ హలావత్ ఇందిరా జ్యోతి, కనతాల ఉపేందర్, హథిరాం, వేణు రెడ్డి, సైదులు, నాగరాజు, శ్రీనివాస రెడ్డి, పురం సీతారామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మెజారిటీ సాధించిన కాంగ్రెస్

*కారేపలి, డిసెంబర్ 3, ప్రభాతవార్త :*

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో సింగరేణి మండలంలో అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ సుమారు 5600 ఓట్ల మెజారిటీ అభించడంతో మండల టిఆర్ఎస్ శ్రేణులకు బంగపాటు కలిగింది. మండలంలో 30కి పైగా సర్పంచులు 14 మంది ఎంపీటీసీలు ఎంపీపీ టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ప్రజా ప్రతినిధులుగా ఉన్న భారీ మెజారిటీ వస్తుందని టిఆర్ఎస్ నాయకులు భావించిన ఓటింగ్ అనంతరం పోలింగ్ బూతుల వారీగా ఫలితాలలో కాంగ్రాస్ పార్టీ అభ్యర్థికి మెజార్టీ లభించడం విశేషం. టిఆర్ఎస్ పార్టీలో మాజీ తాజా ఎమ్మెల్యే వర్గాల మధ్య ఎమ్మెల్యే సయోధ్య కుదరకపోవడంతో ఇలాంటి ఫలితాలు వచ్చాయని భావిస్తున్నారు మేజర్ గ్రామపంచాయతీలో బలంగా ఉన్న టిఆర్ఎస్ పార్టీ అనూహ్యంగా ఓట్లను టిఆర్ఎస్ వైపుకు మళ్ళించడంలో నాయకత్వం విఫలమైనట్లుగా తెలుస్తుంది. గత ఎన్నికల్లో మండలం నుండి కేవలం 1800 మెజార్టీ సాధించిన టిఆర్ఎస్ అభ్యర్థి నేడు కాంగ్రెస్ అభ్యర్థి కంటే 5600 ఓట్లు తక్కువ రావడం చర్చనీయాంశంగా మారింది. మండలంలోని పదివేల ఓట్లకు పైగా మెజార్టీ వస్తుందని భావించిన మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్లాల్ పెట్టుకున్న ఆశలు అడియాసలయ్యాయి.

# టిఆర్ఎస్‌తో గద్దెనెక్కి.. బిజెపితో గద్దె దిగే..

- 20ఏళ్లు పాలించి.. ఇంటి మొఖం పట్టే.. స్వయంకృత అపరాధం కాదా...?
- 10 రోజుల క్రితమే.. వార్త దినపత్రిక చెప్పిన జోస్యం నిజమైంది..






జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
మహాభారత యుద్దంలో ఆనాడు కర్ణుడు చావుకు సవలక్ష కారణాలు ఉన్నాయంటారు పెద్దలు.. ఇక్కడ కలియుగంలో ప్రజాస్వామ్యం ఉండడంతో ఓటు అనే ఆయుధంతో ప్రజలు నేతల తలరాతలు లిఖిస్తారు. ఆనాడు రాజకీయాలలో కురుడుగట్టిన ముద్దసాని దామోదర్‌రెడ్డిపై తెలంగాణ ఉద్యమం నడుస్తున్న తరుణంలో టిఆర్ఎస్ ఉద్యమ పార్టీ పేరుతో 2004లో కమలాపూర్ శాసనసభ్యునిగా ముద్దసానిపై పోటీచేసి కారు గుర్తుతో గద్దెనెక్కిన ఈటల రాజేందర్.. తన స్వయంకృత అపరాధంతో.. అందలాలు ఎక్కాలన్న అత్యాశతో గాలిలో తేలుతూ.. గాలి మేడలు కట్టి గాలిలోనే గల్లంతై.. 20ఏళ్ల తర్వాత బిజెపి పార్టీ తరుపున పోటీ చేసి ఎమ్మెల్యేగిరిని వదిలి ఇంటిమొఖం పట్టిన సంఘటన ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. గత 10రోజుల క్రితమే వార్త దినపత్రిక " ఉద్యమాల పురటిగడ్డపై.. చేజేతులారా.. చేజారిపోతున్న కమలం.. " అనే శీర్షిక ప్రచురించమైంది. అయిన వార్తను తప్పుపట్టాడు.. కానీ, ఆయన మార్పు రాలేదు.. రాజకీయ భిక్ష పెట్టిన నాటి కమలాపూర్, నేటి హుజురాబాద్ ప్రాంతంలో ఈటల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి చేతిలో ఓటమి పాలు కావడంతో చర్చోపర్చలు జరుగుతున్నాయి. భారతీయ జనతా పార్టీ తరుపున రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటయితే బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేస్తానన్న బిజెపి అధిష్టాన నిర్ణయం చాలా గొప్పది. అయినప్పటికి ఇక్కడ ఇంట్లో ఈగల మోత ఉండగా, బయట తానేదో.. తన రాజకీయ గురువైన కేసిఆర్‌పై పోటీచేసి ఆయనను ఓడిస్తానని, కాలికి కత్తి కట్టుకుని గజ్వేల్‌లో పోటి చేయడాన్ని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎంతమాత్రం సహించలేదు. కూటిలోని రాయి తీయలేనోడు.. ఏటిలోని రాయికోసం ప్రయత్నాలు చేయడం హుజురాబాద్ ప్రజలు తప్పుపట్టారు. ఈటల రాజేందర్ ఈ ప్రాంత ప్రజలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదాక 2014వరకు నియోజకవర్గ ప్రజలను ప్రతిపక్ష పార్టీ నేతగా ఉండి, ప్రజలను కన్నబిడ్డల్లాగే చూసుకున్నాడు. 2014 తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత ఈటల రాజేందర్ తనకు లభించిన స్థాయిని బంగారంలో పొదిగి ఉన్న రౌతులాగా, పొదిగి ఉండక, మంత్రి పదవులు రావడంలో రాష్ట్ర వ్యాప్తంగా సంపన్న కుటుంబాలు దగ్గర కావడంతో నియోజకవర్గ ప్రజలకు ఆయన క్రమంగా దూరమవుతూ వచ్చిన విషయం ఏనాడు వెనుతిరిగి చూసుకోలేదు. ఆయన దగ్గరకు నియోజకవర్గ ప్రజలు కరీంనగర్ వెళ్లిన, హైద్రాబాద్ ఇంటికి వెళ్లిన, సెక్రటరియేట్ వెళ్లిన ఆయన దగ్గర ఉన్న వందల మందిలో ఆయనకు ఓట్లు వేసే వారు 10మంది మాత్రమే ఉంటారు. మిగతా వారంత దేనికి అక్కరకు వచ్చే వారో.. ఏనాడు కూడా నియోజకవర్గ ప్రజల కోసం ఆలోచన చేయలే.. ఈటల రాజేందర్ ఇంటికి వెళ్లాలంటే అనాటి నుండి ఇనాటి వరకు బస్సులు ఉండవు.. రైళ్లు ఉండవు.. 5000 రూపాయలు ఖర్చు బరించి కారులోనే వెళ్లాలి. ఆయన కలుస్తాడో.. లేదో.. కన్నెత్తైన చూస్తాడో.. లేదో.. సానుభూతి పలుకులు పలికి.. " మంచిదే.. చేస్తానే.. చూస్తానే.." అంటూ సానుభూతి పలుకులు పలికి నియోజకవర్గం నుండి వెళ్లిన ఓటర్లు నారాజు చేసిన సంఘటనలు 20ఏళ్ల కాలంలో ఎన్నో ఎన్నెన్నో.. ఎప్పుడు నియోజకవర్గం నుండి సాధారణ, ద్వితీయ శ్రేణి ప్రజలు ఆయన వద్దకు వెళితే చిన్నచూపే.. ఆయనకు హైఫై క్యాడర్ ఉన్న వాళ్లతోనే మాట్లాడుతారు.. ఇలాంటి చేష్టల వల్ల అక్కడ కళ్లారా చూసిన నియోజకవర్గ ప్రజలు రోజు రోజుకు దూరం అవుతూ వచ్చారు. 2021లో జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా రాష్ట్ర అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు అధికార యంత్రాంగం, ఆరు మాసాల పాటు నియోజకవర్గంలో తిష్టవేసి ఎన్ని గ్యారడీ విద్యలు చేసిన ఈటల రాజేందర్ సిఎం కేసిఆర్ తనను బాధపెట్టిన తీరు మెడలు వట్టి గెంటివేసిన సంఘటనలను ప్రజల ముందు(భర్త చనిపోయిన స్త్రీ ఎంతో రోదిస్తుందో.. ఆ తీరులో ప్రజల ముందు) ఈటల రాజేందర్ రోదించడంతో ఆయనపై నియోజకవర్గ ప్రజలు ఎంతగానో సానుభూతిని పెంచుకున్నారు. ఆయనకు అండగా నిలిచారు. 1లక్ష 7వేల పై చిలుకు మెజార్టీతో ఈటల రాజేందర్‌ను బిజెపి ఎమ్మెల్యేగా గెలిపించి, హుజురాబాద్ గడ్డ నీతికి, నిజాయితికి మానవ త్యాగానికి వెన్నంటి ఉండే ప్రాంతమని, దేశానికే చాటి చెప్పింది. ఆనాడు గెలిచి వెళ్లిన ఈటల రాజేందర్, రెండున్నర సంవత్సరాల పాటు నియోజకవర్గంలోని ప్రజల కష్టసుఖాలను పట్టించుకుంటే ఒట్టు... ఆయన వద్దకు వెళ్లాలంటే 5-10వేలు ఖర్చు బరించాల్సిందే.. అప్పటికే ప్రతిపక్ష బిజెపి పార్టీలో ఉన్న ఈటల రాజేందర్‌పై నియోజకవర్గంలో ప్రజలు సానుభూతి సన్నగిల్లుతూ వచ్చింది. ఏడుసార్లు గెలిపించి వచ్చాము.. ఇక ఆయన సేవలు చాలు అనుకుంటున్న తరుణంలో ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి తానేనంటూ.. ఇక్కడ హుజురాబాద్‌లో పోటి చేస్తా.. నన్ను మెడలు వట్టి గెంటివేసిన ముఖ్యమంత్రి కేసిఆర్‌పై గజ్వేల్‌లో పోటీచేస్తా... అంటూ కేసిఆర్‌పై ఇక్కడ.. అక్కడ రెండు చోట్ల పోటిచేయడాన్ని హుజురాబాద్ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. హుజురాబాద్ నియోజక వర్గంలో 45రోజుల ఎన్నికల క్యాంపెయిన్‌లో 3-4 సార్లు ఇలా గాలిలో వచ్చి.. అలా గాలిలో వెళ్లిపోయారు. మొత్తం ప్రచార భారం ఆయన సతీమణి ఈటల జమున రెడ్డి భుజస్కందాలపై వేసుకుని, విరోచిత పోరాటం చేసింది. ఆయన అందరికి చెప్పే మాటలు వేరు.. పాటించడంలో (కూరలో ఉల్లిగడ్డలు కోయ్యరాదు..) అన్న బ్రాహ్మణుని సామెతలాగా, డబ్బును, మద్యాన్నే నమ్ముకున్నాడు. ఈ సారి గతంలో కంటే అనేక వర్గాలను గుర్తించి, మచ్చిక చేసుకోవడంలో ఈటల మొదటి వరుసలో ఉన్న మనకు అందుబాటులో ఉంటలేదు.. బిజెపి అధికారంలోకి వస్తదో.. రాదో.. ఈయన సిఎం అయ్యేది దేవుడేరుగు.. అంటూ ప్రజలు నెలరోజుల పాటు చర్చోపర్చలు జరిపారు. అయిన రెండు వోట్ల (హుజురాబాద్, గజ్వేల్) గెలుస్తున్నానని, ఎక్కడ రాజీనామా చేయాలో.. తదుపరి ప్రకటిస్తానంటూ నుడిగాలిలా ఇళ్ల విడిచి, బయట తిరిగాడు. నుండి 2023 డిసెంబర్ 3వ తేది వరకు 20 సంవత్సరాల పాటు ఈటల రాజేందర్ మంత్రిగా, శాసనసభ్యునిగా పాలన సాగించాడు. ఈ ప్రాంత ప్రజలు రాజకీయంగా బాగా చైతన్యవంతమైన ప్రజలు ఒక్కసారి స్నేహానికి ప్రాణమిస్తే కడదాక చేయుతనిస్తారు.




## బావోద్వేగానికి గురైన డా. మట్టా

సత్తుపల్లి, డిసెంబర్ 3, (ప్రభాతవార్త):



సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా డా.మట్టా రాఘమయి గెలుపొంది కౌంటింగ్ హాల్ నుండి బయటకు రావడంతో ఆమెను చూసి డా. మట్టా దయానంద్ కౌగిలించుకొని డా. భార్య గెలుపు పట్ల ఆనందపర్యంతమయ్యారు.
అనంతరం డా. రాఘమయి మనం గెలిచామండీ అని చెప్పడంతో ఆయన కన్నీటిని తుడిచారు. అనంతరం ఆమె సత్తుపల్లి నియోజకవర్గంలో సామాన్యమైన ఒక మహిళపై డబ్బు సంచులతో దిగినటువంటి కార్పొరేట్ శక్తులను సైతం ప్రజా బలం ముందు ఆ డబ్బు సంచులు దిగదుడుపని ఆమె అన్నారు. సత్తుపల్లి ప్రాంత ప్రజలు చైతన్యవంతులని, నీతి నిజాయితీకి నియోజకవర్గ ప్రజలకు పెట్టింది పేరుగా నిరూపించారని ఆమె అన్నారు. నా సర్టిఫికెట్ రద్దు చేసినాడే నా భార్య చేతిలో నీ ఓటమి తప్పదని సండ్ర వెంకట వీరయ్యకు సవాల్ చేశామని,ఆ సవాల్‌ను నేడు ప్రజలే నిరూపించారని డా. మట్టా దయానంద్ భావోద్వేగాలను తెలిపరు. నియోజవర్గంలోని ఓటర్లందరూ మాకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రతి ఒక్క ఓటరుకు పేరు పేరునా నూతన ఎమ్మెల్యే రాఘమయి దయానంద్ కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లాడ మండలంలో సత్తా చాటిన కాంగ్రెస్

తల్లాడ, డిసెంబర్ 03, (ప్రభాతవార్త)



తల్లాడ మండలంలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. సత్తుపల్లి నియోజకవర్గంలో తల్లాడ మండలంలో బాలపేట, అన్నారుగూడెం, వెంగన్నపేట, కేశవాపురం, రామానుజవరం, లక్ష్మీపురం, కుర్నవల్లి, బస్వాపురం గ్రామాలలో స్వల్ప ఆధిక్యంతో కాంగ్రెస్ సత్తా చాటగా, 19 గ్రామపంచాయితీలలో కాంగ్రెస్ అభ్యర్థికి స్వల్ప ఆధికత్య లభించగా మండలంలో 2200 ఓట్లు ఆధిక్యతతో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యపై కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి ఆధిక్యత చాటారు. నిన్నటివరకు మండలంలో 4 వేల ఓట్ల వరకు బీఆర్ఎస్ అభ్యర్థికి మెజార్టి దక్కుతుందని బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేయగా భిన్నంగా కాంగ్రెస్ అభ్యర్థి 2200 ఓట్ల మెజార్టి సాధించారు. మండలంలో కాంగ్రెస్, టిడిపిలు ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోగా డి లిమిటేషన్‌లో 2009లో సత్తుపల్లి నియోజకవర్గం నుండి వరుసగా 2014, 2018 ఎన్నికల్లో సండ్ర పోటీ చేసి విజయం సాధించి, నాల్గవ సారి ఎలాగైనా పట్టు సాధించడం కోసం విస్తృతంగా ప్రచారం చేయగా ఫలితం నాటికి ఓటమి చవి చూశారు. అలాగే సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం నుంచి నలుగురు అభ్యర్థులు పోటీ చేయగా రెండు అంకెల ఓట్లు కూడా మించి రాలేదు.

# ఈ సారి అడవి ఉత్పత్తుల కొనుగోలు జరిగేలా..?

-గ్రామాల వారీగా పర్యటిస్తున్న జీసీసీ ఉన్నతాధికారులు -డీపోల వారీగా సిద్ధం కావాలని సేల్స్‌మెన్‌లను ఆదేశాలు -వారం దాటినప్పటికి తెరవని జీసీసీ డీపోలు -మార్కెట్‌లో అటవి దినుసులు పడిపోయినట్లేనా ?

మేడారం, ప్రభాతవార్త :
ఈ సారి అటవీ ఉత్పత్తుల కొనుగోలు జరిగేనా ..? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. నవంబర్‌లో ఈ కొనుగోళ్లపై అధికారులు దృష్టి పెడితే డిశంబర్ – జనవరిలో గిరిజనులు సేకరించిన అటవి ఉత్పత్తులను డిపోలకు తెస్తుంటారు. అదే ముందు దృష్టి ఉన్నట్లయితే జీసీసీ ఉన్నతాధికారులు ప్రణాళికలు రూపొందించడమే ఆలస్యంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఐటిడిఏ పరిధిలోని ఏటూరు నాగారం సబ్ డివిజన్‌లో 9 మండలాలు ఉన్నాయి. ప్రస్తుతం కాటాపురం ఏరియా, నార్లాపురం ఏరియాలో మేనేజర్ దేవునాయక్ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులు గ్రామాలను సందర్శించి అటవి ఉత్పత్తుల సేకరణపై అవగాహన కల్పించారు. అడవిలో సహజ సిద్దంగా లభించే అటవి ఉత్పత్తులు, ముష్టి గింజలు, చిక్లగింజలు, నరమామిడి, తైసుబంక, చీపుర్లు సేకరించి ఇండ్లలో వాటిని ఆరబెట్టాలి. వారం తరువాత సమీపంలోని జీసీసీ డిపోలకు తీసుకువచ్చి విక్రయిస్తారు. వీటి ద్వారా గిరిజన ప్రజలు లబ్ధి పొందుతారు. ఇట్టి విక్రయాల ద్వారా వచ్చిన డబ్బులతో ఇండ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవచ్చు. నిత్యావసరాలకు కావాల్సిన బియ్యం, ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకుంటారు. ఇదిలా ఉండగా అటవీ ఉత్పత్తులు కొనుగోలు ఈ సారి జరిగేనా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. 15 రోజుల కిందటే అన్ని రకాల ఉత్పత్తుల ధరలు తగ్గాయి. ఈ కారణం కొనుగోలుపై చూపుతుందనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయం అన్ని గ్రామాలలో తెలిస్తే గిరిజన ప్రజలు సేకరించిన అటవి ఉత్పత్తులను తీసుకువచ్చేనా అందుకు కావాల్సిన ఏర్పాట్లను జీసీసీ సేల్స్ మెన్‌లు తెచ్చే విధంగా అవగాహన



కల్పించాల్సి ఉంటుంది. గ్రామాలలోని డీపోలు తెరిచినట్లు అయితే సమీప గ్రామాల గిరిజన దృష్టికి వెళ్ళే అవకాశాలు ఉన్నాయి.

# కామేపల్లిలో కోలాహలంగా కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు





**కామేపల్లి, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):** కామేపల్లిలో కోలాహలంగా విజయోత్సవ సంబరాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించారు. ఇల్లందు నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య అఖండ విజయం సాధించడం, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, పార్టీ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో పార్టీ అధికారంలోకి రావడంతో పండుగ వాతావరణంలో భారీ విజయోత్సవ ర్యాలీని గ్రామ పురవీధుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజనులు, మహిళలు, అభిమానులు, అనుబంధ సంఘాల బాధ్యులు నిర్వహించారు. కేరింతల కొడుతూ సందడి చేశారు. టపాసులు పేల్చి ఆనందాన్ని పంచుకున్నారు. ఆనందోత్సవంతో డాన్సులు సైతం చేశారు. ఘనంగా నిర్వహించిన ఈ విజయోత్సవ ర్యాలీలో సర్పంచ్ అజ్మీర అర్జున్, ఉప సర్పంచ్ రాయల లక్ష్మణరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలు నాయక్, కొర్ర రాములు, దొడ్డిగర్ల సుందరం, అజ్మీర పాపియా, మాజీ సర్పంచ్ కొర్ర ద్వాలి, యన్నమాల సుశీల, యువజన కాంగ్రెస్ నాయకులు అజ్మీర శివ నాయక్, ఏనూటి శ్రీనివాస్, ఏనూటి గోపి, గంపల అచ్చిబాబు, గండు సాగర్, కొర్ర శంకర్, అజ్మీర లక్ష్మణ్, భాస్కర్, రవి, కాళంగి చలమయ్య, భూక్య సీతారాములు, యన్నమాల డానియల్, ఏనూటి అచ్చయ్య, వెగ్గళం సత్యనారాయణ, బుట్టి గోపి, పూర్ణ, ఏర్పుల సుధాకర్, పగిళ్ల రామకృష్ణ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కనకయ్య గెలుపు సరికొత్త అభివృద్ధికి మలుపు: ఏపూరి



**కామేపల్లి, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):** ప్రతిష్టాత్మకంగా జరిగిన తెలంగాణ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గంలో సుమారు 60 వేల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య ఘన విజయం సాధించటం సరికొత్త అభివృద్ధికి మలుపు అని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సీనియర్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, జిల్లా నాయకులు అప్పన పిచ్చయ్య, పుచ్చకాయల వీరభద్రం, మద్దినేని రమేష్ బాబు, మద్దినేని నరసింహారావు అన్నారు. ఫలితాల అనంతరం ఆదివారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కనకయ్య విజయ దుందుభి మోగించడం హర్షణీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి సారథ్యంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అభ్యర్థి కనకయ్య గెలుపు కొరకు రేయింబవళ్లు సైనికులా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, అనుబంధ సంఘాల బాధ్యులకు, సంపూర్ణ మద్దతు తెలియజేసిన సిపిఐ, టిడిపి, వైయస్ఆర్టిపి శ్రేణులకు, ఓట్లు వేసి ఘనంగా గెలిపించిన ఓటర్లకు, ప్రజలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో అధికారం హస్తగతం కావడం బిఆర్ఎస్ పార్టీని అధికారంలో నుండి తరిమి వేయడం పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపిపి జర్పుల లక్ష్మణ్‌నాయక్, దేవేండ్ల రామకృష్ణ, చల్ల మల్లయ్య, సర్పంచ్ అజ్మీర అర్జున్, ఉప సర్పంచ్ రాయల లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ కొర్ర ద్వాలి, యువజన కాంగ్రెస్ నేతలు గండు సాగర్, బోడ రాజేష్, అజ్మీర శివ నాయక్, మాలోత్ ప్రేమ్ కుమార్, ఏనూటి శ్రీనివాసరావు, అజ్మీర భాస్కర్, అజ్మీర రవి, అజ్మీర మాన్సింగ్, సుశీల బాయి, నల్లమోతు వెంకట నరసయ్య, సుమన్ నాయక్, భూక్యాలాలు నాయక్, కొర్ర రాము లు, అజ్మీర కృష్ణ, పోట్ల శ్రీకాంత్, బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, బండి ఉపేందర్, పాటిబండ్ల ప్రసాద్, భూక్య నాగేంద్రబాబు, బాధవత్ నాగరాజు, ఇల్లందు నియోజకవర్గ పరిశీలకులు బట్టు రాంజీ నాయక్, ఆలోత్ శివ, ముక్తి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి..!

**-దుబార చేసే నిధుల కంటే కార్మికుల కష్టాలే ఎక్కువ -నిత్యం గ్రామాల్లో సేవలందిస్తున్న ఎంపీవో -ఆరోగ్యాన్ని సైతం తప్పించుకోకుండా చెత్తా చెదారం ఎత్తివేత -పాలకులు పట్టించుకుని జీతాలు పెంచాలి**





**మేడారం, ప్రభాతవార్త :** గ్రామాల్లో పనిచేస్తున్న జీపీ కార్మికులు సేవలు వెలకట్టలేనివని పలు స్వచ్ఛంద సంస్థలు పలు గ్రామాల ప్రజాప్రతినిధులు అంటున్నారు. రోడ్ల వెంబడి ప్రయాణికులు తినగా మిగిలిన వ్యర్థపదార్థాలు పడవేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా రకరకాల దుకాణాలు నడుస్తున్నాయి. వీటిని ముందట పడవేసినా చెత్తా చెదారం ఇవన్నీ రోడ్ల వెంబడి పేరుకుపోతున్నాయి. రోడ్లన్ని అధ్వానంగా కనిపిస్తున్నాయి. వర్షాలకు తడిసి ఎండకు ఎండి దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఈ వ్యర్థ పదార్థాలు వాసనతో ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా జీపీ కార్మికులు పనిచేస్తున్నారు. తాడ్వాయిలోని ప్రధాన రోడ్లు పైతాడ్వాయి నర్సింగాపురం, ఇందిరానగరం గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని చీపుర్లతో ఊడ్చి తట్టల్లో వేసి ట్రాక్టర్లతో పడవేస్తున్నారు. డంపింగ్ యార్డుల్లో వేసిన చెత్తను తగలబెడుతున్నారు. వారం రోజులుగా పారిశుధ్య పనులను గ్రామపంచాయతీ కార్మికులు, ఆరుగురు మహిళలు, నలుగురు మగవాళ్ళు పనులు చేస్తున్నారు. ఎంపీవో శ్రీధర్‌రావు, ఈ పనులను పర్యవేక్షణ చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి రేగా రాజశేఖర్ ప్రణాళికాబద్ధంగా పనులు చేపిస్తున్నారు. ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యంగా ఉండేందుకు ఈ పారిశుద్ధ్య పనులు దోహదపడుతున్నాయి. మురికి కుంటల్లో దుర్వాసన రాకుండా దోమల వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్‌ను చల్లుతున్నారు. చాలి చాలని జీతాలతో జీవితాలను నెట్టకొస్తున్నారు. మురికి కూపాలుగా మారిన చెత్తకుప్పల వాసన భరిస్తూ పనులు చేస్తున్నారు. వాళ్ళ ప్రాణాలను పణంగా పెట్టి పనులు చేయడం గర్వించదగ్గ విషయమని జిల్లా అధికారులు ప్రశంసిస్తున్నారు. పాలకులు మాత్రం ఎన్నో నిధులను ప్రజలకు పనికిరాని పనులను చేపట్టి దుబార చేస్తున్నారు.




# మండల బిఆర్ఎస్ అధ్యక్ష పదవికి బ్రహ్మయ్య రాజీనామా



**నేలకొండపల్లి, ప్రభాతవార్త:** నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య తన అధ్యక్ష పదవికి రాజీనామా చేసారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం స్థానిక విలేకరులకు ఆయన తెలిపారు. మండలంలో బిఆర్ఎస్ పార్టీ మెజార్టీ సాధించనందుకు తాను పూర్తి బాధ్యత వహిస్తూ రాజీనామా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. నిరంతరం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి ఎన్నికలలో ఓడిపోవడం బాధాకరం అన్నారు. ఇంతకాలం తనకు సహకరించిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు తన కృతజ్ఞతలు తెలియ చేసారు.

# కాంగ్రేస్ శ్రేణుల విజయోత్సవ సంబరాలు



**నేలకొండపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రేస్ అభ్యర్ది పొంగులేటి శ్రీనివాసరెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల ఆదివారం నేలకొండపల్లి నందు కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సవాలతో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. గ్రామ వీధులలో వారు భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రేస్ జిందాబాద్,



సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ వారు నినాధాలు చేసారు. అనంతరం స్థానిక పిఎస్సార్ సెంటర్ నందు వారు స్వీట్లు పంపిణీ చేసారు. బాణాసంచా కాల్చి రంగులు జల్లుకుంటూ ఆనందోత్సవాలను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం పిఏసిఎస్ అధ్యక్షుడు గూడవల్లి రామబ్రహ్మం, స్థానిక ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్ నాయకులు చెరువు స్వర్ణ, చిలకల సీతారావమ్మ, వంగవీటి నాగేశ్వరరావు, లక్కం ఏడుకొండలు, దగ్గుల అంజిరెడ్డి, చిట్టెంశెట్టి రాంబాబు, రాయపూడి నారాయణరావు, వాక శ్రీనాథ్, జాన్‌రెడ్డి, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, గుండా బ్రహ్మం, కొండబాల రాంబాబు, పిట్టల వెంకన్న, జివికే ప్రసాదు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ విశ్లేషణాత్మకగా భద్రాద్రి

**-నాడు భద్రాద్రి జిల్లాలోనే ఏకైక కాంగ్రెస్ జెండా ..నేడు కారు జెండా**

**-నియోజకవర్గ ఆరంభం నుండి ప్రతిపక్షానికే భద్రాద్రి వాసుల పట్టం**

**-పొదెం వీరయ్యపై డా.తెల్లం వెంకట్రావు 6వేల మెజార్టీతో గెలుపు**

**-భద్రాద్రి అభివృద్ధికి కట్టుబడి ఉన్నా .. డా.తెల్లం వెంకట్రావు**

**-అధికారం మాదే అభివృద్ధి చేస్తా .. పొదెం వీరయ్య**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రజలు రాష్ట్ర రాజకీయం మొత్తం చూసేలా చేయడం పరిపాటే. నిన్నటి వరకు కాంగ్రెస్ జెండా ఎగిరి భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఏకైక ప్రతిపక్ష స్థానమైన భద్రాచలం నేడు రాష్ట్రం, ఉమ్మడి జిల్లా మొత్తం కాంగ్రెస్ జెండా ఎగిరి భద్రాచలం మాత్రం బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగిరింది. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు చేసిన సవాళ్లను సైతం స్వీకరించి నెగ్గించుకుని రాజకీయ విశ్లేషణాత్మకంగా భద్రాచలం అసెంబ్లీ స్థానం నిలిచింది. భద్రాచలం నియోజకవర్గ ఏర్పడిన నాటి నుండి ప్రజలు ప్రతిపక్షానికే పట్టం కట్టగా ఒకే ఒక్కసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు జరిగిన ఎన్నికల్లో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రోద్భలంతో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంజా సత్యవతి అధికార పార్టీలో గెలవడమే చివరిసారి. ఆ తరువాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొదట సీపీయం గెలవగా, మరలా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రతిపక్ష స్థానంగా నిలిచింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష స్థానం సంస్కృతిని భద్రాచలం అసెంబ్లీ ప్రజలు పాటించారని చెప్పవచ్చు. రాష్ట్రంలో, ఉమ్మడి జిల్లా మొత్తం కాంగ్రెస్ గెలిచినా భద్రాచలంలో మాత్రం బీఆర్ఎస్ జెండా ఎగిరింది.

**-పొదెం వీరయ్యపై డా.తెల్లం వెంకట్రావు 6వేల మెజార్టీతో గెలుపు**



నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్లను ఆదివారం ఎన్నికల అ ది. కా ం ౕ ం ల ం లె క్కిం చ సా గా ర ం. నియోజకవర్గ వ్యాప్తంగా 1,48,661 ఓట్లు ఉండగా 1,17,447 ఓట్లు పోలయ్యాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్యకు 47,157 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావుకు 52,912 పోలై 6,319 ఓట్ల మెజార్టీతో పొదెం వీరయ్యపై డా.తెల్లం వెంకట్రావు గెలుపొందారు. వివరాలలోకి వెళితే .. మరలా సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యనే గెలుస్తాడని కాంగ్రెస్ నేతలు ధీమాతో ఉండగా మొదటి రౌండ్ కౌంటింగ్‌లో 126 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్యనే పై స్థాయిలో ఉన్నారు. రెండవ రౌండ్‌లో 397 మెజార్టీతో పొదెం వీరయ్య ముందంజలో కొనసాగారు. మూడవ రౌండ్‌లో 115 ఓట్ల మెజార్టీతో పొదెం వీరయ్య ముందంజలోనే కొనసాగగా దీంతో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలకు సిద్ధం అవుతున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య 9వ రౌండ్‌కు చేరే సరికి 3,440 మెజార్టీతో ముందంజలో ఉన్నారు. 10వ రౌండ్‌కు వచ్చే సరికి తెల్లం వెంకట్రావు 5,155 ఓట్ల మెజార్టీతో ముందంజలో కొనసాగారు. చివరి రౌండ్ అయిన 12వ రౌండ్‌లో 6,319 ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు గెలుపొందారు.

**-భద్రాద్రి అభివృద్ధికి కట్టుబడి ఉన్నా .. డా.తెల్లం వెంకట్రావు**

భద్రాచలం అభివృద్ధికి ఇచ్చిన హామీల మేరకు కట్టుబడి ఉన్నానని గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు అన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని, ఎన్నికల ఇంచార్జ తాత మధుతో కలిసి దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ .. ముందుగా గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. భద్రాచలం అభివృద్ధికి ఏవైతే ఇచ్చిన హామీలు ఉన్నాయో ఆ హామీలన్ని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. గోదావరి కరకట్ట పటిష్టత, ఏజెన్సీ ప్రాంతాల్లో త్రిఫేజ్ కరెంటు, మిగిలిపోయిన పోడు పట్టాల పంపిణీ, సాగునీరు వంటి హామీలు తూచా తప్పకుండా కష్టపడి అభివృద్ధి చేస్తానని అన్నారు. గెలిచిన వెంటనే చాలా అపోహాలు నాకు తెలియకుండానే వస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీలో చేరుతానని పుకార్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాలని, అవన్ని పచ్చి అబద్ధాలని, నేను పార్టీని మారడం లేదని, బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం, కేటీఆర్, కేటీఆర్‌లు నాపై పెట్టిన విశ్వాసాన్ని వమ్ము చేయనని అన్నారు.

**-అధికారం మాదే అభివృద్ధి చేస్తా .. పొదెం వీరయ్య**

భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ గెలిచినా, ఓడినా అనునిత్యం అందుబాటులో ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య అన్నారు. గెలుపు ఓటములు సహజమని, అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిందని, దురదృష్టవశాత్తు భద్రాచలంలో ఓడిపోవడం జరిగిందని అన్నారు. అయినా అధికారంలో ఉన్నందున ప్రజలకు కావాల్సిన అమూల్యమైన పనులన్ని చేసి, ప్రజల మన్ననలు పొందుతామని అన్నారు. ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం అయిన వెళ్ళటే భద్రాచలంలో నెలకొన్న సమస్యలను వివరించి, అభివృద్ధికి కావాల్సిన నిధులన్ని కొట్లాడి తీసుకువస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వం వలనే వివక్షత చూపదని అన్నారు.







## ఎన్నికలు ప్రశాంతంగా ముగియడం పట్ల కలెక్టర్ హర్షం

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 3 – ప్రభాతవార్త:**

ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 9వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి నవంబర్ 30వ తేదీన జరిగిన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన జరిగిన కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ ఆమె అభినందనలు తెలియజేశారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, అనధికారులకు, జిల్లా ప్రజలకు, పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.




## పోలీసుల భారీ బందోబస్తు

**- కౌంటింగ్ కేంద్రం వద్ద భారీగా మోహరించిన భద్రత బలగాలు**

**- ఎస్పీ ఆదేశాలతో కట్టుదిట్టమైన చర్యలు**

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 3 – ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పాల్వంచలోని కిన్నెరసాని రోడ్‌లో ఉన్న అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ అల్లూరి సెంటర్ నుంచి కిన్నెరసాని వెళ్లే రహదారిని కరకవాగు వరకు బంద్ చేశారు. ఇతరులు ఎవరినీ అనుమతించలేదు. అటుగా వెళ్లే గ్రామాల వారిని వేరే రూట్‌ల మీదుగా వెళ్లాల్సిందిగా దారి మళ్లించారు. అదే విధంగా కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసేంత వరకు ఎవరు ఎలాంటి అల్లర్లు, గొడవలు జరగకుండా ఉండేలా ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. గెలుపొందిన అభ్యర్థుల తరపున పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు, ర్యాలీలు నిర్వహించకుండా ఎక్కడికక్కడ చర్యలు తీసుకున్నారు. పాల్వంచ పట్టణం అంతా 144 సెక్షన్ అమలు చేశారు.

